ప్రజాశక్తి

బుధవారం 28 డిసెంబర్ 2022

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

'లారస్' తప్పిదాలకు కార్మికులు బలి

- పని ప్రదేశంలో కానరాని ప్రమాద నియంత్ర వ్యవస్థ
- విచారణకు కమిటీని నియమించని ప్రభుత్వ యంత్రాంగం

కెజిహెచ్ వద్ద రోదిస్తున్న మృతుల కుటుంబీకులు

8 ఏళ్ల బాలునితో వచ్చిన ఖమ్మం జిల్లా వేమునూరి మండలం కందుకూరుకు చెందిన మృతుడు రాంబాబు భార్య

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగిన ప్రతిసారీ, ఎక్కువ భాగం కార్మికులపై నెపంనెడుతున్నట్లే, పరవాడ ఫార్మా సిటీలోని లారస్ ల్యాబ్ మూడో యూనిట్‌లో సోమవారం జరిగిన ప్రమాదానికి కార్మికుల తప్పిదమే కారణమన్నట్లు యాజమాన్యం ప్రచారం చేయిస్తోంది. మంటల్లో గాయపడిన ఐదుగురిలో నలుగురి మృతదేహాలు పోల్చుకోలేనట్లు కాలిపోయినా ప్రభుత్వ యంత్రాంగంలో చలనంలేదు. ప్రమాదంపై వాస్తవాలు నివేదించేందుకు సంబంధిత శాఖాధిపతులతో కమిటీని వేయాలన్న ఆలోచన వారికి రాలేదు. కమిటీ ఆలోచన ఇంతవరకు లేదని ఓ అధికారి ప్రజాశక్తికి తెలిపారు. ప్రభుత్వ, ప్రభుత్వ యంత్రాంగం తీరిలావుంటే, యాజమాన్య మనస్తత్వం ఎలా ఉంటుందో వేరే చెప్పనక్కర్లేదు. ప్రమాదమెలా జరిగిందో చెప్పడంలేదు. ఓ ప్రకటనా విడుదల చేయలేదు. మానవ తప్పిదం వల్లే ప్రమాదం జరిగినట్లు అధికార యంత్రాంగంతో యాజమాన్యం చెప్పిస్తుందన్న విమర్శలు విన్పిస్తున్నాయి. ఈ విమర్శలకు బలం చేకూరేలా అధికారుల వ్యాఖ్యలున్నాయి. లీకవుతున్న మంటలను అదుపుచేయడానికి పాలిథిన్ కవర్లను కార్మికులు ఉపయోగించడం వల్ల ప్రమాద తీవ్రత పెరిగినట్లు ఓ అధికారి తెలిపారు. పని ప్రదేశంలో ప్రమాదాలు చోటుచేసుకున్నప్పుడు వాటి నియంత్రణకు యాజమాన్యం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా చర్యల లోపాలపై మాత్రం దాటవేస్తున్నారు.

ఔషధ పౌడర్‌ను శుద్ధి చేయడానికి ఉపయోగించే టొలీన్ లీకై స్థిర విద్యుత్ (స్టాటిక్ ఎలక్ట్రిసిటీ) ఉత్పత్తి కావడంతో మంటలు వ్యాపించడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలిసింది. నాణ్యతలేని పైప్‌లైన్ ఉపయోగించడం వల్ల లీకవడానికి అవకాశముందని నిపుణులు చెబుతున్నారు. ఈ తరహా ప్రమాదాలు జరిగినప్పుడు ప్రమాద తీవ్రతను తగ్గించే నియంత్రిత వ్యవస్థలు యాజమాన్యం ఏర్పాటుచేయాల్సివుంది. ఈ వ్యవస్థలేని కారణంగానే మంటలు అదుపుకాక ఐదుగురు కాలిపోయి, నలుగురు కార్మికులు చనిపోవడానికి దారితీసిందని సమాచారం. రియాక్టర్ పేలిన సందర్భంలో ఇటువంటి మరణాలు సంభవించే అవకాశముంది తప్ప టోలిన్ లీకైనప్పుడు అదుపు చేసి వ్యవస్థ సక్రమంగావుంటే మరణాలు చోటుచేసుకొనే వికాదని నిపుణులు అంటున్నారు. మంటలను అదుపుచేయడానికి డ్రై కెమికల్ పౌడర్‌గానీ, కార్బన్‌డైయాక్సైడ్‌గానీ, ఫోమ్ వినియోగించాలి. ఇవేవీ అందుబాటులో లేకపోవడంతో మంటలు అదుపులోకి తేలేక మంటల్లో కాలిపోయారని తెలిసింది. కనీసం స్ప్రింక్లర్లు ఓపెన్ అయినా

మిగతా 2లో..

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు ప్రజా ఉద్యమం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు

ప్రజాశక్తి-విశాఖపట్నం

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నుంచి స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకునేందుకు ప్రజా ఉద్యమం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పిలుపునిచ్చారు. సిపిఎం విశాఖ జిల్లా కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాలకు ఆయన హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అశేష త్యాగాలతో సాధించబడిన వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రజల సంపద అని, దీనిని కార్పొరేట్లకు కట్టబెట్టడానికి మోడీ ప్రభుత్వం పూనుకుందని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా సుమారు రెండేళ్లుగా స్టీల్‌ప్లాంట్ కార్మికులు, విశాఖ కార్మిక ప్రజా సంఘాలు చేస్తున్న పోరాటాలు అభినందనీయమన్నారు. అయినా మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు ప్లాంటును దోచిపెట్టడానికి పావులు కదుపుతోందని తెలిపారు. పార్లమెంట్‌లో రాజకీయాలకతీతంగా పార్టీలన్నీ బిజెపిని నిలదీయాలని కోరారు. ప్లాంటు రక్షణకు జరుగుతున్న పోరాటం ప్రజా ఉద్యమంగా మలిచేందుకు సిపిఎం శ్రేణులు, కార్మిక, ప్రజా సంఘాల పోరాటానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రజలను భాగస్వాములను చేయాలని కోరారు.

మతోన్మాదశక్తులు దేశంలో పెచ్చురిల్లుతున్న నేపథ్యంలో ప్రజల మధ్య ఐక్యత సాధించాల్సిన అవశ్యకత పెరిగిందన్నారు. కేంద్రంతో పాటు రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం ప్రజలపై ధరలు భారాలు మోపుతూ నడ్డి విరుస్తోందని విమర్శించారు. ప్రజల బెదిరించి యూజర్ ఛార్జీలు పేరుతో చెత్త పన్నులు, వసూలుకు పూనుకోవడం చట్ట వ్యతిరేకమని, ప్రజలు దీనిని ప్రతి ఘటించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వీటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.పద్మ, డాక్టర్ బి.గంగారావు, ఆర్‌కెఎస్‌వి.కుమార్, బి.ఈశ్వరమ్మ, కెఎం. శ్రీనివాస్, బి.జగన్ తదితరులు పాల్గొన్నారు.

16,064 మందికి ద్వైవార్షిక నగదు జమ

వార్త 2లో..

కోవిడ్ సన్నద్ధతపై సమీక్ష

వార్త 3లో..

అఖిల భారత డ్వాక్రా బజార్ ప్రారంభం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఆంధ్ర యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన అఖిల భారత డ్వాక్రా బజార్‌ను ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మంగళవారం సాయంత్రం ప్రాంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ఎంతగానో కృషిచేస్తోందన్నారు. ఇటువంటి ప్రదర్శనల ద్వారా డ్వాక్రా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం స్టాళ్లను ఆయన సందర్శించారు. ఈ అఖిల భారత డ్వాక్రా బజార్ జనవరి 7వ తేదీ వరకు ఉంటుందని, దేశంలోని 10 రాష్ట్రాల నుంచి 218 స్టాళ్లు ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖా ప్రిన్సిపల్ సెక్రటరీ గోపాలకృష్ణద్వివేది జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత డ్వాక్రా బజార్‌ను ప్రారంభిస్తున్న ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు

జివిఎంసి ఆదాయంలో మెరుగుదల

రెవెన్యూ వసూళ్లలో పురోగతి

మేయర్ హరి వెంకటకుమారి, కమిషనర్ రాజాబాబు

మీడియా సమావేశంలో జివిఎంసి ఏడాది అభివృద్ధిపై మాట్లాడుతున్న మేయర్ హరివెంకటకుమారి

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'గత ఏడాదితో పోల్చి చూస్తే ఈ ఏడాది జివిఎంసి ఆదాయం పెరుగుదల మెరుగ్గా ఉంది. భవన నిర్మాణ ప్లాన్‌ల ఆమోదం 2021లో 6100 దరఖాస్తులతో రూ.150కోట్లు ఆదాయం లభించగా, 2022 సంవత్సరం 6700 దరఖాస్తులతో రూ.208 కోట్లు లభించింది. సుమారు 30శాతం అధికంగా సిటీ ప్లానింగ్ (భవన నిర్మాణ) అనుమతుల ద్వారా సాధ్యమైంది. రెవెన్యూ కలెక్షన్స్ గత ఏడాది రూ.228 కోట్లు కాగా ఈ ఏడాది రూ.383 కోట్లుగా ఉంది. సరైన విధానంతో ముందుకు సాగితే ప్రగతి దిశగా జివిఎంసిని నడిపించవచ్చని, ఈ కొత్త సంవత్సరంలోనూ అన్ని రంగాల్లో నగర పాలక సంస్థను ముందుకు తీసుకెళ్తామని' జివిఎంసి మేయర్ గొలగాని హరివెంకటకుమారి, కమిషనర్ రాజబాబు స్పష్టం చేశారు. జివిఎంసి పాత సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఈ ఏడాది జరిగిన అభివృద్ధిపై మేయర్ హరివెంకటకుమారి సమీక్ష చేసి నివేదికను చదివి వినిపించారు. 'చెత్త పన్నును జివిఎంసి పరిధిలో ప్రజలు ఎక్కడా తిరస్కరించడం లేదని, అలాగని బలవంతం కూడా చేయొద్దని సిబ్బందికి కమిషనర్, మేయర్ సూచించారు. ఏడాది ప్రగతిని మేయర్ వెల్లడిస్తూ... 97 మంది కార్పొరేటర్ల సహకారంతో నగరాన్ని అభివృద్ధి చేస్తూ, ప్రజలకు మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలు అందేలా పనిచేస్తున్నామని

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

'లారస్' తప్పిదాలకు కార్మికులు బలి

మంటలు అదుపులోకి వచ్చేవి. భద్రతా ప్రమాణాలు యాజమాన్యం పాటించని కారణంగా మంటల్లో నలుగురు కార్మికులు మృత్యువాతపడినట్లు తెలుస్తోంది. ప్రమాదంపై కెజిహెచ్ పోస్టుమార్టం దగ్గరకొచ్చిన యాజమాన్య ప్రతినిధుల వద్ద ప్రజాశక్తి ప్రస్తావించగా, ప్రమాదమెలా జరిగిందని చెప్పమంటారు? అధికారులు నివేదిక ఇస్తారులే? అంటూ వెళ్లిపోయారు.

జివిఎంసి ఆదాయంలో మెరుగుదల

తెలిపారు. గడచిన ఏడాది సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను నిషేధ విధానం తీసుకుని సక్సెస్ దిశగా జివిఎంసి పయనించి దేశ ప్రధాని ప్రశంసలను అందుకుందన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ -2022 నగరాల పోటీల్లో విశాఖకు దేశంలోనే నాలుగో పరిశుభ్ర నగరంగా, 'గార్బేజ్ ఫ్రీ సిటీ'లో 5 స్టార్ ర్యాంకింగ్ లభించాయని చెప్పారు.

జివిఎంసి నగర అభివృద్ధిలో భాగంగా 2021-22 సంవత్సరానికి గాను ప్రజా పనులు రూ.115కోట్లా 57లక్షలతో 748 పనులు చేపట్టగా, 559 పనులను రూ.74కోట్లా 17లక్షలతో పూర్తిచేశామని మేయర్ వివరించారు. వార్డు అభివృద్ధి ప్రణాళికలో భాగంగా 98 వార్డులకు రూ.148 కోట్లా 15లక్షల వ్యయంతో 939 పనులు చేపట్టగా 279 పూర్తయ్యాయని పేర్కొన్నారు.

14, 15 ఆర్థిక సంఘాల నిధుల వ్యయం

14వ ఆర్థిక సంఘం నిధులు రూ.21.31 కోట్లతో 8 పనులు చేపట్టగా 4 పూర్తయి మిగతా 4 పురోగతిలో ఉన్నాయని, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.146కోట్లతో చేపట్టిన 3 పనులు టెండర్ దశలో ఉన్నాయని, 3 పనులు ఇతర శాఖలకు కేటాయిచామని తెలిపారు.

స్మార్ట్‌సిటీ పనులు

స్మార్ట్ సిటీ అభివృద్ధి పనుల్లో భాగంగా 61 స్మార్ట్ సిటీ ప్రాజెక్టు పనులకు రూ.1000 కోట్లతో ప్రణాళిక రూపొందించగా, వీటిలో రూ.416.70 కోట్లతో 50 ప్రాజెక్టులు పూర్తిచేశామని. రూ.323.26 కోట్లతో 9 ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని చెప్పారు. రూ.942 కోట్లతో రెండు భూగర్భ మురుగు నీటి పారుదల ప్రాజెక్టు పనులు పురోగతిలో ఉన్నాయని వివరించారు. అవుట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు వారి వేతనంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఇచ్చే హెల్త్ అలవెన్స్ రూ.6వేలు అందించడం జరుగుతుందన్నారు.

చెత్త పన్నుపై అవగాహన లేనందునే సమస్యలు

చెత్త పన్ను అన్ని చోట్లా వసూళ్లు జరుగుతున్నాయని, ఎక్కడా బలవంతం చేయడం లేదని కమిషనర్ పి.రాజబాబు తెలిపారు. ప్రజలు చెత్త పన్నును తిరస్కరించడం లేదని చెప్పారు. కొన్నిచోట్ల వార్డుల్లో చెత్త పన్ను చెల్లించకపోతే పెన్షన్‌లు ఆపేస్తామనే బెదిరింపులు సిబ్బంది చేస్తున్నట్లు వస్తున్న వార్తలపై ఆయన స్పందిస్తూ 'అవగాహన లేనందునే వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఎక్కడైనా అలా అని ఉండొచ్చుని' దీనిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. నెలకు జివిఎంసి పరిధిలో చెత్త పన్ను రూ.5.7కోట్లు రావాల్సి ఉండగా రూ.2.50కోట్లు వసూళ్లవుతుందని, ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకూ రూ.24కోట్లు వసూలైందని చెప్పారు. జివిఎంసిలో రెవెన్యూ వసూళ్లు గత బకాయిలు రూ.100కోట్లలో రూ.37కోట్లు వసూలు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో జివిఎంసి డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీష్, చీఫ్ ఇంజినీరు రవికృష్ణరాజు, చీఫ్ సిటీ ప్లానర్ (సిసిపి) సురేష్ కుమార్, జివిఎంసి అడిషనల్ కమిషనర్లు వర్మ, సన్యాసిరావు పాల్గొన్నారు.

16,064 మందికి ద్వైవార్షిక నగదు జమ

ప్రజాశక్తి-విశాఖపట్నం : విశాఖపట్నం జిల్లా వ్యాప్తంగా 16,064 మంది లబ్ధిదారులకు నవరత్నాలు- ద్వైవార్షిక నగదు కింద రూ.31,04,85,250ను చెక్కు రూపంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాధన్ మంగళవారం అందజేశారు. జిల్లాలో జగనన్న అమ్మఒడి పథకం కింద 1524 మందికి రూ.1,98,12,000, వైఎస్ఆర్ కాపునేస్తం పథకం కింద 709 మందికి రూ.1,06,35,000, వైఎస్ఆర్ వాహన మిత్ర పథకం కింద 832 మందికి 83,20,000, వైఎస్ఆర్ చేయూత పథకం కింద 1543 మందికి రూ.2,89,31,250, ఇబిసి నేస్తం పథకం కింద 27 మందికి రూ.4,05,000, జగనన్న చేదోడు పథకం కింద 43 మందికి రూ.4,30,000, వైఎస్ఆర్ మత్యకార బరోసా పథకం కింద 485 మందికి రూ.48,50,000, జగనన్న వసతి దీవెన కింద 742 మందికి రూ.67,02,000, జగనన్న విద్యాదీవెన కింద 10,159 మందికి రూ.23,04,00,000 లబ్దిదారుల ఖాతాలోకి జమ చేసినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సి కమిషన్ మెంబర్ పక్కి దివాకర్, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా ఇన్‌ఛార్జి అధికారి పూర్ణిమ దేవి, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ రమణమూర్తి, బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రసాదరావు, డిప్యూటి డైరెక్టర్ శ్రీదేవి లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

శంకర్ ఫౌండేషన్‌కు 'శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన సంస్థ'గా గుర్తింపు

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : ఉత్తరాంధ్ర జిల్లాల్లో నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించడంలో పేరుగాంచిన నాయుడుతోటలోని శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ అండ్ ఇనిస్టిట్యూట్‌కు కేంద్ర ప్రభుత్వం, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని 'శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన సంస్థ'గా గుర్తింపు లభించింది. దీనిపై శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ, గ్రూప్ సిఇఒ కెబిఎన్ మణిమాల హర్షం వ్యక్తంచేశారు. కంటివైద్యంలో పలు పరిశోధనలను ప్రాంభించామని ఆమె చెప్పారు. ఈ గుర్తింపుతో ప్రభుత్వ ప్రాజెక్టులు, సిఎస్ఐర్ ప్రాజెక్టులను శంకర్ ఫౌండేషన్ నిర్వహించవచ్చని తెలిపారు. హాస్పిటల్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ తమ్మినేని రవీంద్ర, డాక్టర్ బీరేంద్ర బిస్వాల్, డాక్టర్ అనీల్‌కుమార్, గీతా పావని సారధ్యంలో పరిశోధనలు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ గుర్తింపులో ఘనత సాధించిన హాస్పిటల్ ఉద్యోగులకు, డాక్టర్లకు, పారామెడికల్ సిబ్బందికి మణిమాల కృతజ్ఞతలు తెలిపారు.

వక్ఫ్ భూములను వైసిపి నేతలు కాజేత : టిడిపి

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : అధికార వైసిపి నేతలు వక్ఫ్ బోర్డు ఆస్తులను కాజేసే ప్రయత్నం చేస్తున్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.నజీర్ ఆరోపించారు. టిడిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జగన్ ప్రభుత్వంలో మైనారిటీలకు, వారి భూములకు రక్షణ లేకుండా పోయిందన్నారు. దేవాడ, ఇస్లాంపేట తదితర 8 గ్రామాల్లో వందల ఎకరాలు వక్ఫ్ భూములు ఉన్నాయని, వాటిని కాజేయడానికి కుట్ర పన్నారని ఆరోపించారు. దేవాడలోని 20.25 ఎకరాల పచ్చటి భూముల్లో హిందుజా వ్యర్థ పదార్థాలు డంపింగ్ చేస్తున్నారని, ఇందుకు అనుమతి ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డు భూములు హిందుజాకు ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడానికి మంత్రి అమర్‌నాథ్ ఎవరని ప్రశ్నించారు. ఎపి వక్ఫ్ బోర్డు చైర్మన్ ఖాదర్ బాషా ఈ భూముల గురించి అవాస్తవాలు చెపుతున్నారన్నారు. 2008లో హిందుజాకు 1100 ఎకరాలు ఇచ్చిందెవరని ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డు భూముల్లో గ్రావల్‌ని అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు. హిందూజా వ్యర్థాలను అక్కడ పూడ్చితే కాలుష్యం పెరిగి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ చిన్న రెహమాన్, మహమ్మద్ జఫ్ రూల్లా, షేక్ బాబ్జి, మహమ్మద్ రఫీ, మహమ్మద్ గౌస్, మహమ్మద్ ఇలియాస్, మహమ్మద్ రహమతుల్లా, షేక్ యాసిన్ పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్లు పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : రద్దుచేసిన వికలాంగుల పెన్షన్లను పునరుద్ధరించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉత్తరాంధ్ర జిల్లాల అధ్యక్షుడు వై.డేవిడ్‌రాజు డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యాన జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద మూడు రోజులపాటు చేపట్టే నిరసన కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వికలాంగుల కుటుంబాల్లో ప్రభుత్వ ఉద్యోగులు, పొరుగు సేవల ఉద్యోగులు ఉన్నారని, ఫోర్ వీలర్ వాహనాలు ఉన్నాయని చెప్పి మూడు నెలల క్రితం ఉన్న పెన్షన్లను నిలిపివేయడం అన్యాయం అన్నారు. ఏ కుటుంబంలోనూ వికలాంగులను కుటుంబ సభ్యులు ఆదరించి చూసే పరిస్థితి లేదన్నారు. ఈ స్థితిలో ప్రభుత్వం ప్రతినెలా ఇస్తున్న రూ.3 వేలు పెన్షన్ వల్ల ఆత్మ గౌరవంతో వికలాంగులు జీవనం సాగిస్తున్నారని చెప్పారు. 18 సంవత్సరాల నిండిన వికలాంగులకు ప్రత్యేక వ్యక్తిగత రేషన్ కార్డు ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచాలని, 2016 నాటి వికలాంగుల చట్టం అమలు చేయాలని, కల్యాణమస్తు పథకంలో 10వ తరగతి అర్హతను మినహాయించాలని డిమాండ్‌చేశారు. ఈ నెల 30న చలో కలెక్టరేట్ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారేడిపూడి రమేష్ బాబు, ఎస్.మల్లీశ్వరి, గరికిన చంద్రశేఖర్, పులిగి శ్రీనివాస, కానూరు శంకరరావు పాల్గొన్నారు.

పెన్షనర్లకు 'స్పర్ష్' అవుట్‌రీచ్

మాట్లాడుతున్న పోర్టు చైర్మన్ రామమోహనరావు

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : నేవీ, డిఫెన్స్ అకౌంట్స్ ఆధ్వర్యాన 'స్పర్ష్' అవుట్ రీచ్ కార్యక్రమం మంగళవారం విశాఖలో నిర్వహించారు. విశాఖపట్నం పోర్ట్ చైర్మన్ కె.రామమోహనరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని రక్షణ మంత్రిత్వ శాఖ పెన్షనర్ల కోసం స్పర్ష్ పోర్టల్, మాడ్యూల్‌ను డిఫెన్స్ / డిఫెన్స్ సివిలియన్ పెన్షనర్లందరికీ 'వన్ స్టాప్ వన్ సొల్యూషన్'గా రూపొందించిందని తెలిపారు. విశాఖపట్నం పోర్ట్ అథారిటీ పెన్షనర్లకు స్పర్ష్ ప్రోగ్రామ్ ప్రయోజనం గురించి ఆయన వివరించారు. డిఫెన్స్ అకౌంట్స్ కంట్రోలర్ టి.జయశీలన్ కొత్త వ్యవస్థ యొక్క ప్రయోజనాలను వివరించారు. పింఛనుదారులు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం, విజయనగరం శ్రీకాకుళం జిల్లాల నుంచి మాజీ సైనికులు, రిటైర్డ్ డిఫెన్స్ సివిల్స్ ఉద్యోగులు, వారి కుటుంబీకులు పాల్గొన్నారు.

పింఛన్ల రద్దు దుర్మార్గం : సిపిఐ

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : కొత్త నిబంధనలు పెట్టి వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఇచ్చే పింఛన్లు భారీగా రద్దు చెయ్యడం దుర్మార్గమని సిపిఐ విశాఖ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు పేర్కొన్నారు. జనవరి నుంచి రూ.250 పెంచి ఇస్తామని చేసిన ప్రకటన అమలు చెయ్యకముందే జిల్లా వ్యాప్తంగా 20 వేల మంది పింఛన్‌దారుల కడుపు కొట్టడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టడమే జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనా అని నిలదీశారు.

క్రికెట్ జట్ల జెర్సీల విడుదల

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : విశాఖపట్నం రిఫ్రిజిరేటర్స్, ఎయిర్ కండిషన్స్ మెకానిక్స్ యూనియన్ ఆధ్వర్యాన 4 రోజులు పాటు నిర్వహించే క్రికెట్ పోటీలకు సంబంధించి జట్ల జెర్సీలను మంగళవారం దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తన కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో ఐపిఎల్ పోటీలను గుర్తు చేసే విధంగా డ్రెస్ కోడ్‌ను వినియోగిస్తూ క్రికెట్ పోటీలను పి.ఎం.పాలెంలోని గ్రౌండ్‌లో బుధ, గురువారాల్లో లీగ్ నిర్వహిస్తున్నారని చెప్పారు. 8 జట్లు పాల్గొంటున్న ఈ క్రికెట్ పోటీల సెమీఫైనల్స్ జనవరి 3 ,4 తేదీల్లో అదే గ్రౌండ్ లో నిర్వహిస్తారని చెప్పారు.

హాకీని సంరక్షించాలి

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : హాకీ క్రీడను, క్రీడాకారులను సంరక్షించాలని ఫ్రెండ్స్ హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.రవిశంకర్ కోరారు. బీచ్ రోడ్డు వైఎంసిఎలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో ఉద్యోగాల నియామకాలలో హాకీ క్రీడాకారులకు కోటా ఇవ్వాలని కోరారు. త్వరలో శాప్ ఆధ్వర్యాన హాకీ క్రీడాకారుల అసోసియేషన్ ఎన్నికలు జరగనున్నాయని, సభ్యులంతా పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని కోరారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్.నోయల్, కోశాధికారి పి.పాండురంగనాథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పీటర్ దాస్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ కాకినాడ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.343/2020 in O.S.331/2017
బిట్వీన్:
దుద్దుంపూడి వెంకట్రాయుడు (Died) వగైరాలు
...పిటిషనర్స్
మరియు
దుద్దుంపూడి రాజగోపాల్ వగైరాలు
...రెస్పాండెంట్స్
To.
రెస్పాండెంటు నెం.6:
బిక్కిన ప్రభాకుందన, D/o.ప్రభాకరరావు, డోర్‌నెం.7-24-73, R.K.అపార్ట్‌మెంట్ Touch House Layout, బీచ్‌రోడ్డు, విశాఖపట్నం.
సదరు పై నెంబరు గ్రంథములో శ్రీకోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు 23-1-2023 సు॥రం తేదీన ఉదయం గం. 10.30 ని॥లకు మహారాజశ్రీ పైకోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
N.S.R.N.Chowday,
Advocate, Kakinada.
Cell: 98482 22565

మహారాజశ్రీ కాకినాడ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.342/2020 in O.S.331/2017
బిట్వీన్:
దుద్దుంపూడి వెంకట్రాయుడు (Died) వగైరాలు
...పిటిషనర్స్
మరియు
దుద్దుంపూడి రాజగోపాల్ వగైరాలు
...రెస్పాండెంట్స్
To.
రెస్పాండెంటు నెం.6:
బిక్కిన ప్రభాకుందన, D/o.ప్రభాకరరావు, డోర్‌నెం.7-24-73, R.K.అపార్ట్‌మెంట్ Touch House Layout, బీచ్‌రోడ్డు, విశాఖపట్నం.
సదరు పై నెంబరు గ్రంథములో శ్రీకోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు 23-1-2023 సు॥రం తేదీన ఉదయం గం. 10.30 ని॥లకు మహారాజశ్రీ పైకోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
N.S.R.N.Chowday,
Advocate, Kakinada.
Cell: 98482 22565

మహారాజశ్రీ కాకినాడ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.341/2020 in O.S.331/2017
బిట్వీన్:
దుద్దుంపూడి వెంకట్రాయుడు(Died) వగైరాలు
...పిటిషనర్స్
మరియు
దుద్దుంపూడి రాజగోపాల్ వగైరాలు
...రెస్పాండెంట్స్
To.
రెస్పాండెంటు నెం.6:
బిక్కిన ప్రభాకుందన, D/o.ప్రభాకరరావు, డోర్‌నెం.7-24-73, R.K.అపార్ట్‌మెంట్ Touch House Layout, బీచ్‌రోడ్డు, విశాఖపట్నం.
సదరు పై నెంబరు గ్రంథములో శ్రీకోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు 23-1-2023 సు॥రం తేదీన ఉదయం గం. 10.30 ని॥లకు మహారాజశ్రీ పైకోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
N.S.R.N.Chowday,
Advocate, Kakinada.
Cell: 98482 22565

IN THE HON'BLE COURT OF THE VII ADDL. DISTRICT AND SESSIONS JUDGE AT : VISAKHAPATNAM
E.P.131/2020 in O.S.213/2008
Between :
Smt. K. Sudha Rani & Another ...D.Hrs/Plaintiffs
And
Sri Kuppili Suryanarayana Reddy & others ...J.Drs/Defendants
NOTICE
To,
JDR No.1: Sri Kuppili Suryanarayana Reddy, S/o. Late K. Sydelli Reddy, Hindu, aged 75 years, R/at. D.No.46-5-6/1, Upstairs, Gowri Parameswari Nilayam, Pulivari Veedhi, Dondaparthy, Visakhapatnam.
JDR No.2: Sri Kuppili Krishna Reddy, S/o. K. Suryanarayana Reddy, Hindu, aged 51 years, Rest-do-
JDR No.3: Sri Kuppili Ramakrishna Reddy, S/o. K. Suryanarayana Reddy, Hindu, aged 49 years, Rest-do-
JDR No.4: Sri Kuppili Tataji @ Raja Sekhar Reddy, S/o. K. Suryanarayana Reddy, Hindu, aged 33 years, Rest-do-
JDR No.5: Smt. Pedantla Yellabai @ Suguna, W/o. Sri Appala Prasad Raju, Hindu, aged 40 years, Rest-do-
JDR No.6: Smt. Neelapu Ananthagiri Lakshmi, W/o. Sri N. Vasantha Reddy, Hindu, aged 38 years, Rest-do-
JDR No.7: Smt. Pothuraju Yellabai, W/o. SL P.V.N. Appa Rao, Hindu, aged 55 years, Rest-do-
Please take notice and appear either in person or through an Advocate before Hon'ble VII Addl. District And Sessions Judge at Visakhapatnam in E.P.131/2020 in O.S.213/2008 on **02-01-2023** at **10:30 A.M** and file your objections if any failing which the Hon'ble Court will Pass an ex-parte orders against all of you.
(By Order of the Hon'ble Court)
D.V.V.R. PRATAP & R. SARADA, Advocates
Visakhapatnam, **Ph: 0891-2730064**

సాగునీరు, పంటల ప్రణాళికపై శిక్షణ

శిక్షణలో మాట్లాడుతున్న లక్ష్మణరావు

ప్రజాశక్తి- ఆనందపురం: సాగునీరు ఆధారంగాపంటలు వేసుకుంటే తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు సాధించవచ్చునని భూగర్భ జలవనరుల శాఖ జిల్లా అధికారి డి.లక్ష్మణరావు అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దిపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ సమీకృత సాగునీరు, వ్యవసాయ పరివర్తన పథకంలో భాగంగా ఆయకట్టు రైతులకు భూగర్భ జలవనరులశాఖ, శారద వ్యాలీ డెవలప్‌మెంట్ సమితి సమన్వయంతో పంట నీరు ప్రణాళికపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఖరీఫ్ పూర్తికాగానే, రబీ ప్రారంభసమయంలో పంటల ప్రణాళిక తయారీపై శిక్షణనిచ్చారు. అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రమేష్‌బాబు మాట్లాడుతూ అందుబాటులో ఉన్న సాగునీటి ఆధారంగా ముందస్తుగా రబీ పంటల ప్రణాళిక వేసుకోవాలన్నారు. భాస్కరదేవ్ మాట్లాడుతూ ఆరుతడి, వాణిజ్య, కూరగాయలు పంటల సాగుతో ఆర్థికంగా లాభపడొచ్చన్నారు. జలవనరుల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఈ పథకం కింద ప్రపంచ బ్యాంకు సహకారంతో చింతల చెరువు అభివృద్ధి పనులను వివరించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఎఇ రమణమూర్తి, హార్టీకల్చర్, భూగర్భజలవనరులు, వ్యవసాయశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

29న ఘంటసాల స్వరార్చన

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ / సిరిపురం: ఘంటసాల శత జయంతి సందర్భంగా ఈ నెల 29న సాయంత్రం ఆరు గంటలకు డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఘంటసాల స్వరార్చన పేరిట సినీ సంగీతవిభావరి నిర్వహిస్తున్నట్టు ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు తెలిపారు. మంగళవారం జెఆర్ నగర్‌లోని సెంచూరియన్ వర్సిటీ విసి ఆచార్య జిఎస్ఎన్.రాజు నివాసంలో దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. సుప్రసిద్ధ సంగీత కళాకారులు కె.బ్రహ్మాజీ, వి.గోపాలకృష్ణమూర్తి, బోర్డు సోమేశ్, డాక్టర్ కృష్ణ హరికలకు ఘంటసాల స్మారక పురస్కారాలు అందజేస్తామన్నారు. కళారంగ నిర్వాహకులు కొణతాల రాజు, బొమ్మిడి సత్యనారాయణ, మెలోడీ సత్యనారాయణ, వి. ప్రభాకర్, ఎన్.బంగార్రాజు పాల్గొన్నారు.

కోవిడ్ వైద్యసేవల సన్నద్ధతపై సమీక్ష

ఏర్పాట్లపై మాక్‌డ్రిల్ : పర్యవేక్షించిన విమ్స్ డైరెక్టర్

వంద పడకలతో వార్డులు సిద్ధం .. ప్రత్యేక బ్లాక్ ఏర్పాటు

ప్రజాశక్తి - ఆరిలోవ : చైనాను అతలాకుతలం చేస్తున్న కోవిడ్ బిఎఫ్-7 మన దేశంలోనూ ప్రభావం చూపే అవకాశాలున్నాయని వైద్యనిపుణులు అంచనాల నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోవిడ్ వైద్యసేవల సన్నద్ధతపై అప్రమత్తమయ్యాయి. ఇందులో భాగంగా మొదటి, రెండో వేవ్ కరోనా విజృంభణ సమయంలో డెడికేటెడ్ కోవిడ్ ఆసుపత్రిగా నిలిచిన విమ్స్‌లోనూ తాజా సన్నద్ధత చర్యల్లో భాగంగా 100 పడకలను సిద్ధం చేశారు. మంగళవారం దీనికి సంబంధించిన మాక్ డ్రిల్‌ను విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె. రాంబాబు పర్యవేక్షణలో నిర్వహించారు.

ఈ సందర్భంగా డైరెక్టర్ రాంబాబు మాట్లాడుతూ కోవిడ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనే చర్యల్లో భాగంగా మందులు, ఆక్సిజన్‌కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు సరిపడా నిల్వలు సిద్ధం చేశామన్నారు. ప్రస్తుతానికి వంద పడకలను కేటాయించామని, అవసరాన్ని బట్టి వాటిని 600 పడకల వరకు పెంచేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రతి పడకకు ఆక్సిజన్ సదుపాయంతోపాటు 200 ఐసియు పడకలను అందుబాటులోకి తీసుకురాగల సామర్థ్యం విమ్స్ ఆస్పత్రికి ఉందన్నారు. విమ్స్‌లో అందుబాటులో ఉన్న

ఏర్పాట్లపై సమీక్షించిన విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు

రెండు ఆక్సిజన్ ట్యాంకులు, రెండు ఆక్సిజన్ ప్లాంట్లు పరిశీలించి పని తీరును గమనించామన్నారు. వైద్యులు, అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో రోగులకు ఉత్తమ వైద్యం అందజేతకు సిద్ధంగా ఉన్నామన్నారు.

కోవిడ్ జ్వరాలకు ప్రత్యేక బ్లాకు

ప్రస్తుతం సాధారణ రోగులకు ఉత్తమ వైద్యం అందించడంలో నిమగ్నమైన విమ్స్ ఆస్పత్రిలో కోవిడ్ లక్షణాలతో కూడిన జ్వరాలకు ప్రత్యేక బ్లాక్‌లో ఒపిని నిర్వహించి, అక్కడ వ్యాధి నిర్ధారణ పరీక్షలు అనంతరం కోవిడ్ అయితే సంబంధిత వార్డుకు, లేకుంటే సాధారణ జ్వరాల వార్డుకు తరలించి వైద్యసేవలు అందించే దుకు చర్యలు చేపడుతున్నట్లు విమ్స్ డైరెక్టర్ రాంబాబు వెల్లడించారు.

జగన్‌ను మళ్లీ సిఎంను చేయడమే లక్ష్యం

ప్రజాశక్తి-సీతమ్మధార : వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ సిఎం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, నెడ్‌క్యాప్ చైర్మన్ కెకె.రాజు పిలుపునిచ్చారు. మంగళవారం అక్కయ్యపాలెం షాదీఖానా కల్యాణ మండపంలో నియోజకవర్గ పరిధిలోని పలు వార్డుల సచివాలయ కన్వీనర్లు, వార్డు వాలంటీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ సచివాలయ, వాలంటీరు వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకే అవినీతి రహితం, పారదర్శకంగా లబ్ధిదారులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వపథకాలను అందిస్తున్నార న్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించడం ద్వారా రెండోసారి ముఖ్యమంత్రిగా జగన్‌ను చేసే బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు

మాట్లాడుతున్న కెకె.రాజు

చిక్కాల రామారావు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనోక్, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపిల్లి గోవింద్, బర్కత్ ఆలీ, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, ఆళ్ళ లీలావతి శ్రీనివాస్, ఉషశ్రీ, మాజీ కార్పొరేటర్ బాక్సర్ రాజు, పోతు సత్యనారాయణ, జివి.రమణి, పీలా వెంకటలక్ష్మీ పైడి రమణ, హబీబ్ పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా నాణ్యమైన ప్రభుత్వ విద్య

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

పిఎం పాలెంలో ట్యాబ్‌ల పంపిణీలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి

ప్రజాశక్తి-పిఎం పాలెం: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా సిఎం జగన్, వైసిపి ప్రభుత్వం పనిచేస్తోందని స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం చంద్రంపాలెం ఉన్నతపాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు, బైజూస్ స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఇస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అనంతరం పాఠశాలలో నాడునేడు పనుల పురోగతిపై ఆరా తీశారు. అర్ధాంతరంగా నిలిచిన అదనపు తరగతి గదులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇటీవల పాఠశాలలో విద్యార్థుల మధ్య ఘర్షణ చోటుచేసుకున్న నేపథ్యంలో సిసి కెమెరాల నిఘాతో పాటుపటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఇఒ ఎల్.చంద్రకళ, జెడ్‌సి బొడ్డేపల్లి రాము, హెచ్ఎం ఎం.రాజాబాబు, స్కూల్ కమిటీ చైర్మన్ మీనా, టౌన్‌ప్లానింగ్ ఎసిపి శాస్త్రి, నగరాల కార్పొరేషన్ చైర్మన్ పిల్లా సుజాత సత్యనారాయణ, 8వ వార్డు కార్పొరేటర్ లోడగల అప్పారావు, 6, 7 వార్డుల వైసిపి అధ్యక్షులు బొట్ట అప్పలరాజు, పోతిన శ్రీనివాస్, గాదే రోషిరెడ్డి, పోతిన ప్రసాద్, గుంటుబోయిన సంజీవ్, పోతిన మూర్తిబాబు, ఇఎన్ఎస్ చంద్రరావు,కోఆప్షన్ సభ్యులు పిల్లా సూరిబాబు, వాండ్రాసి రవికుమార్, అల్లాడ లింగేశ్వరరావు, కొండపల్లి వరలక్ష్మి పాల్గొన్నారు.

తగరపువలస: చిట్టివలస జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో 113 మంది 8వ తరగతి విద్యార్థులకు మంగళవారం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ట్యాబ్‌లు పంపిణీ చేశారు.పాఠశాల హెచ్ఎం పొట్నూరు మురళీ మోహనరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఇఒ కెవి బాలామణి, జివిఎంసి కోఆప్షన్ సభ్యులు కొప్పల ప్రభావతి, పిఎసిఎస్ అధ్యక్షులు అక్కరమాని రామునాయుడు, మాజీ కౌన్సిలర్ ఉప్పాడ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆనందపురం : మండలంలోని వెంకటాపురం పాఠశాలలో హెచ్ఎం పి.వెంకటరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపిపి ఎం. శారదా ప్రియాంక పాల్గొని 8వ తరగతి విద్యార్థులకు టాబ్స్ పంపిణీ చేశారు. వైసిపి వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, సర్పంచ్ గంటా జగదీశ్వరరావు, ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ వర్మ, రూప, జ్యోతిర్మయి, అపరంజి, జయభారతి పాల్గొన్నారు

రామవరంలో సర్పంచ్ ఎర్ర పైడిరాజు, ఎంఇఒ పద్మావతి, హెచ్ఎం రవీంద్రబాబు. సిర్లపాలెం, బోని గ్రామాల్లో భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్

గాజువాకలో ట్యాబ్‌ల పంపిణీలో వైసిపి నేతలు

బోని అప్పలనాయుడు, సిర్లపాలెం సర్పంచ్ సిర్ల అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ శినగం అప్పలరాజు పాల్గొని ట్యాబ్‌లు పంపిణీ చేశారు.

గాజువాక : 87వ వార్డు కణితి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు ట్యాబ్‌లను వైసిపి నేతలు కోమటి శ్రీనివాసరావు, దామోదర్, దానప్పలు, ఎల్‌ఐసి నాయుడు, రామిరెడ్డి పంపిణీ చేశారు.

పద్మనాభం : పద్మనాభం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని ఎనిమిది పాఠశాలలకు చెందిన 575 మంది 8వ తరగతి తరగతి విద్యార్థులకు మంగళవారం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిచ్చి అనేక పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేరాలు ఘోరాలు

1250 మద్యం సీసాలు పట్టివేత

సీజ్ చేసిన మద్యం సీసాలతో ఎస్ఐ శిరీష

ప్రజాశక్తి -నక్కపల్లి : మండలంలోని కాగిత టోల్ గేట్ వద్ద మంగళవారం తెల్లవారుజామున కారులో అక్రమంగా తరలిస్తున్న 20 బాక్సుల్లోని 1250 మద్యం సీసాలను స్వాధీనపరుచుకున్నట్లు ఎస్ఐ శిరీష తెలిపారు. వీటి విలువ రూ.రెండు లక్షలు ఉంటుందన్నారు. తాళ్లపాలేనికి చెందిన వ్యక్తి యానాం నుంచి మద్యం సీసాలను కారులో తీసుకొస్తున్నట్లు గుర్తించి, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యపోరాటం

బలరామును సన్మానిస్తున్న మంత్రి రాజశేఖర్

ప్రజాశక్తి-మాధవధార : కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యపోరాటానికి సిద్ధం కావాలని ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు మంత్రి రాజశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం మాధవధార కనకదుర్గ కల్యాణమండపంలో నిర్వహించిన వివిధ ప్రభుత్వ రంగాలలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన నాయకుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్‌కోడ్స్‌తో ప్రభుత్వ రంగ కార్మికులు రోడ్డున పడే దుస్థితి ఏర్పడుతోందన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికలోకం స్ఫూర్తివంతమైన పోరాటం చేస్తోందని, తప్పక విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇంటక్ మాజీ అధ్యక్షులు కె బలరామును సత్కరించారు. ఇంటక్ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగవిల్లి నాగభూషణరావు, డిఫెన్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బిఎస్ ప్రకాశరావు, నావెల్ డాక్‌యార్డ్ ఐఎన్‌టి యుసి మాజీ అధ్యక్షులు బివి.అప్పారావు, డిఫెన్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు బి తాతారావు, కె పెద్దిరాజు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా తక్షణసాయం అందజేత

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 13వ వార్డు, ఏడవ సచివాలయం పరిధిలోని జై భీమ్‌నగర్‌లో సోమవారం క్యాన్సర్‌తో మరణించిన కదిరి మంగ కుటుంబానికి వైఎస్ఆర్ బీమా కింద తక్షణసాయంగా రూ.పదివేలను వార్డు అధ్యక్షుడు కెల్ల సత్యనారాయణ అందజేశారు. మిగిలిన రూ.90వేలు ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. వైసిపి నేతలు పిల్లి వీర్రాజు, వెంకటరెడ్డి, శ్రీను, పోలారావు, అప్పలనాయుడు, సచివాలయ వెల్ఫేర్ సెక్రెటరీ గణేష్, వాలంటీర్లు పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి -మధురవాడ : రుషికొండలోని మహాలక్ష్మీ గోదాదేవి సహిత వెంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను ఆర్‌డిఓ భాస్కరరెడ్డి మంగళవారం పరిశీలించారు. వచ్చేనెల 1, 2, 3, తేదీల్లో ఆలయానికిసుమారు 80 వేలమంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పార్కింగ్, టాయిలెట్స్, వివిపి దర్శనాలకు సంబంధించి ఏర్పాట్లు పరిశీలించారు. వాటికోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు వివరించారు.

ఎమ్మెల్యేకు 'ఇదేం ఖర్మ' వినతులు అందజేత

ప్రజాశక్తి - ఆరిలోవ : ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా 12వ వార్డులో 2700 కుటుంబాల నుంచి వచ్చిన సమస్యల వినతులను వార్డు టిడిపి ఇన్‌ఛార్జి ఒమ్మి అప్పలరాజు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబుకు అందజేశారు. టిడిపి నాయకులు గాడి సత్యం, ఒమ్మి పోలారావు, ఏడువాక సన్యాసిరావు, భరత్, బాదరు బాలరాజు, ముగడ రాజారావు పాల్గొన్నారు.

ఈ-శ్రమ కార్డులకు పేర్లు నమోదు

ఈ శ్రమ కార్డులు పంపిణీ చేస్తున్న కొండబాబు

ప్రజాశక్తి -కంచరపాలెం : ఈ శ్రమ కార్డులకు పేర్లు నమోదు చేసుకుని ఉచితంగా పొందడం ద్వారా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వర్కర్స్ ఇన్ఫర్మేషన్ సపోర్ట్ సెంటర్, జెఎసి, విశాఖపట్నం, ఎపి అండ్ టిఎస్ వైస్ ప్రెసిడెంట్ మేరపురెడ్డి కొండబాబు సూచించారు. ఐఎల్ ప్రోత్సాహంతో, జెఎఫ్, ఎపి లీడ్ బై ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో ఊర్వశి జంక్షన్ వద్ద ఉచితంగా నమోదు, మరియు కార్డులు పంపిణీ కార్యక్రమం మంగళవారం చేపట్టారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే ఈ-శ్రమ కార్డులను కార్మికులంతా పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఐఎన్‌టియుసి, ఎపి అండ్ టిఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుమ్మడి ఆదినారాయణమూర్తి, వీరాంజనేయ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు డి వీరబాబు, అసంఘటితరంగ కార్మికుల జెఎసి నేతలు పొలమరశెట్టి సురేష్, విశాఖ డెయిరీ యూనియన్ నాయకులు ఉదయగిరి శ్రీనివాసరావు, అమరాన జగదీష్, ఆటో యూనియన్ నేత జి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పింఛన్ల తొలగింపు నోటీసులపై నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు

ప్రజాశక్తి- పెందుర్తి : లేనిపోని నిబంధనలు పెట్టి లబ్ధిదారుల పింఛన్లు రద్దు చేస్తామని నోటీసులు ఇవ్వడం దుర్మార్గమని జనసేన నేత వబ్బిన జనార్ధన శ్రీకాంత్ మండిపడ్డారు. మంగళవారం 88వవార్డు యాదవ జగ్గరాజుపేటలో సుమారు 72మంది లబ్ధిదారులకు పింఛన్లు తొలగిస్తామన్న వైసిపి ప్రభుత్వ వైఖరికి నిరసనగా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ఆందోళన చేపట్టారు. కొన్నేళ్లుగా గత ప్రభుత్వాలు ఇస్తున్న పెన్షన్లను ఇపుడు తొలగిస్తే వారి జీవనం ఎలా సాగుతుందని ప్రశ్నించారు. నోటీసులను ఉపసంహకరించుకుని పింఛన్లును యథాతథంగా కొనసాగించడంతోపాటు కొత్తగా అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో అశోక్, బాబురావు, ప్రసాద్, గోపి, చలం, చిన్నారావు, జనసైనికులు పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ

విజేతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రిన్సిపల్ మాణిక్యంనాయుడు

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా స్థానిక ప్రభుత్వ డైట్‌లో నిర్వహించిన చిత్ర లేఖన పోటీల్లో డైట్ ఛాత్రోపాధ్యాయులు ప్రతిభ కనబరిచినట్లు డైట్ ప్రిన్సిపాల్ యు.మాణిక్యం నాయుడు తెలిపారు. మంగళవారం ప్రథమ, ద్వితీయ, తృతీయబహుమతులు గెలుచుకున్న ఎస్‌కె లతీఫా , పి స్వప్న, పి పవిత్రలకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. అధ్యాపకులు జి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి- సీతమ్మధార : 25వ వార్డులో రూ.15 లక్షలతో సిసి.రోడ్లు, కాలువలు, ఇతర అభివృద్ధి పనులను జివిఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యుడు, వార్డు కార్పొరేటర్ సారిపల్లి గోవిందు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జివిఎంసి ఎఇ శ్రీరామ్మూర్తి, స్థానిక నాయకులు పాల్గొన్నారు

యువత నైపుణ్యాభివృద్ధి శిక్షణకు

స్టీల్‌ప్లాంట్, సెమ్స్ మధ్య అవగాహన ఒప్పందం

ప్రజాశక్తి- విశాఖపట్నం : యువతకు సాధికారత కల్పించే దిశగా అవసరమైన నైపుణ్యాభివృద్ధి శిక్షణనిచ్చేందుకు విశాఖ స్టీల్‌ప్లాంట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైమ్ అండ్ షిప్ బిల్డింగ్ (సిఇఎంఎస్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. మంగళవారం విశాఖపట్నం గాంధీగ్రామ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ సిజిఎం(హెచ్ఆర్)-సిఎస్ జి.గాంధీ, సెమ్స్ సిఇఒ కె.సేతుమాధవన్ ఎంఒయు కుదుర్చుకుని, పరస్పరం ఒప్పందపత్రాలను మార్చుకున్నారు. అనంతరం శిక్షణను ప్రారంభించి, శిక్షణార్థులతో మాట్లాడారు.

ఒప్పందంలో భాగంగా పరిశ్రమల ఆధారిత ఉదాహరణలు, కేస్ స్టడీస్, గ్రూప్ డిస్కషన్‌లు, గ్రూప్ పరీక్షల ద్వారా పర్సనాలిటీ డెవలప్‌మెంట్, కమ్యూనికేషన్‌తో కూడిన సాఫ్ట్ స్కిల్స్‌పై కాంపిటెన్సీ బేస్డ్ ట్రైనింగ్ మెథడాలజీ ద్వారా ట్రైనీలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.దీనికోసం కార్పొరేట్ ఎన్విరాన్‌మెంటల్ రెస్పాన్సిబిలిటీ కింద ఆర్ఐఎన్ఎల్ రూ.8.44లక్షల ఆర్థికసాయాన్ని సమకూరుస్తోంది. కార్యక్రమంలో విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ సిఎస్ఆర్ అధికారులతోపాటు సెమ్స్ అధికారులు పాల్గొన్నారు.

ఒప్పందపత్రాలను మార్చుకుంటున్న స్టీల్‌ప్లాంట్,సెమ్స్ అధికారులు

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ఫోటో ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

ప్రజాశక్తి -భీమునిపట్నం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన విశాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమగ్ర, సమాచార ప్రచార కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎగువపేట వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్ర ప్రదర్శన, ఐసిడిఎస్, కరోనా వ్యాక్సినేషన్, స్వచ్ఛభారత్, బేటీ బచావో-భేటీ పఢావో, ఆత్మనిర్భర భారత్ వంటి కార్యక్రమాలపై ఫోటో ప్రదర్శన నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో విద్యార్థులకు పలు అంశాలపై వ్యాసరచన, వక్తృత్వపోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను ఎమ్మెల్యే ముత్తంశెట్టి అందజేశారు. కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ సహాయ సంచాలకులు షఫీ అహ్మద్, జెడ్‌సి ఎస్ వెంకటరమణ, సిడిపిఒ శ్రీదేవి,ఎన్ఎస్ఎస్ పిఒలు పి.వేణుగోపాల్, కె.ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

రూ.50లక్షలతో కల్యాణ మండపం నిర్మాణం

ప్రజాశక్తి-పద్మనాభం : మండల కేంద్రమైన పద్మనాభం జిల్లాపరిషత్ అతిథి గృహం ప్రాంగణంలో రూ.46లక్షల సిఎండిఎఫ్ నిధులతో కల్యాణమండపం నిర్మాణానికి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నియోజకవర్గ వైసిపి పరిశీలకులు పి.బాలరాజు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రాతిపదికన అవినీతిరహితంగా ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలను వైసిపి ప్రభుత్వం అందిస్తోందన్నారు. అనంతరం కృష్ణాపురంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పద్మనాభం పంచాయతీ పరిధిలోని ఎస్‌టి, బిసి కాలనీలకు తాగునీరు అందించేందుకు రూ.నాలుగు లక్షల మండలపరిషత్ నిధులతో నిర్మించిన నీటి పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి కె రాంబాబు, స్థానిక సర్పంచ్ టి.పాప, పద్మనాభం, ఆనందపురం మండలాల వైసిపి అధ్యక్షులు కోరాడ లక్ష్మణరావు, బంక సత్యం, నేతలు అదిబాబు, ఈశ్వరరావు, అన్నయ్య, బంగారప్పడు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బాలరాజు

'అందర్నీ మోసగించిన జగన్‌కు బుద్ధి చెప్పండి'

మధురవాడలో ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి - మధురవాడ : ఇచ్చిన హామీలన్నీ అటకెక్కించేసి అన్నివర్గాల ప్రజలను సిఎం జగన్ మోసం చేశారని 5వ వార్డు టిడిపి కార్పొరేటర్ మొల్లి హేమలత మండిపడ్డారు. వార్డు పరిధిలోని స్వతంతనగర్‌లో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా పర్యటించి, ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేయక, భృతి చెల్లించక నిరుద్యోగులను మోసం చేశారన్నారు. ధరాభారం, పన్నుల మోతతో అందరినీ నానా అగచాట్లకు గురిచేశారన్నారు.

అధ్వానరోడ్లతో ప్రజలు అవస్థలు పడుతున్నా వైసిపి పాలకులకు పట్టడం లేదన్నారు. ఇపుడు తాజాగా నిబంధనల పేరుతో పింఛన్లను రద్దు చేసి, లక్షలాదిమంది లబ్ధిదారులకు కన్నీళ్లే మిగిల్చే చర్యలకు పూనుకున్నారన్నారు. అందరినీ నమ్మించి, మోసగించిన జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. సమర్థవంతమైన చంద్రబాబు నాయకత్వంలో టిడిపి పాలనతోనే రాష్ట్రం పురోగమిస్తుందన్నారు. టిడిపి నేత మొల్లి లక్ష్మణరావు, నాగోతి సత్యనారాయణ, బోయి రమణ, రమాదేవి, నమ్మి శ్రీను, నమ్మి రమణ పాల్గొన్నారు.

ఉక్కునగరం : ఆంధ్ర రాష్ట్రానికి ఇదేం ఖర్మ అంటూ 87వ వార్డు దుగ్గపువానిపాలెంలో వార్డు టిడిపి అధ్యక్షులు బి.రాజనరాజు ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి, వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాథం (జగన్) పాల్గొని ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు వివరించి, ప్రచారం నిర్వహించారు. ఒక్క అవకాశం అంటూ వచ్చి సిఎం జగన్ రాష్ట్రాన్ని అథోగతి పాల్జేశారన్నారు. కార్యక్రమంలో విజయరామరాజు, డివి.అప్పారావు, కార్యదర్శి సత్తిబాబు, జిల్లా కార్యదర్శి కళ్లేపల్లి శ్రీనివాస్ వర్మ, దానయ్య, ద్రోణాద్రి అప్పలనాయుడు, రమణమూర్తి, దుగ్గపు రాజేంద్ర, గెద్దాడ అప్పారావు, కడుపుట్ల శ్రీను, ప్రగడ శ్రీను, అప్పారావు నాగేశ్వరరావు, డివి నర్సింగ్, దేముళ్ళు, పోతురాజు పాల్గొన్నారు

కంచరపాలెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణబాబు

కంచరపాలెం : 57వ వార్డు మర్రిపాలెం, శ్యామ్‌నగర్ కాలనీలో టిడిపి వార్డు అధ్యక్షులు పెంటకోట అజయ్‌బాబు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, రచ్చబండ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గణబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, జగన్ పాలనలో ప్రజల కష్టాలపై ఎమ్మెల్యే గణబాబు స్థానిక మహిళలు, రోజువారీ కూలీలకు వివరించారు. ఈసందర్భంగా మర్రిపాలెం రైల్వే స్టాప్‌ఫాం ఆనుకుని ఉన్న గెడ్డ వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వివరించారు. దీనిపై ఎమ్మెల్యే గణబాబు స్పందించి ఇప్పటికే రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లానని, త్వరలో పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో శ్రీకార్తీక్, చిన్న, నారాయణ, శ్రీను, తిరుపతిరావు, నాగరాజు, దాడి సోమేష్, పిల్లి సంతోష్, సురేష్, మదన్ పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న దేవాలయ సిబ్బంది

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి 26వ వార్డులో రామలింగేశ్వర దేవస్థానంలో హుండీ ఆదాయాన్నిఆలయ కమిటీ ఛైర్మన్ బొడ్డేటి కిరణ్‌కుమార్ ఇఒ రాజు సమక్షంలో మంగళవారం లెక్కించారు. రెండు నెలల్లో భక్తులు హుండీలో వేసిన కానుకలను లెక్కించగా, రూ. 2,48,377 ఆదాయం వచ్చినట్లు ఇఒ తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు, సూపర్‌వైజర్ నీలిమ, క్లర్క్ రామాంజనేయులు పాల్గొన్నారు

ఘనంగా అప్పారావు జన్మదిన వేడుకలు

అప్పారావుకు శుభాకాంక్షలు చెబుతున్న నేతలు, కార్యకర్తలు

ప్రజాశక్తి -గాజువాక : పాత గాజువాకలో మాజీ కార్పొరేటర్ పులుకూరి అప్పారావు జన్మదిన వేడుకలు మంగళవారం వైసిపి నేతలు, కార్యకర్తల కేరింతల మధ్య ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కార్యకర్తలు, అభిమానులు వచ్చి, పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పెట్ రెడ్డి, నక్క వెంకటరమణ, ఎం పరదేశి, రామశాస్త్రి పాల్గొన్నారు.

భక్తుల కోలాటాల మధ్య సింహాద్రి అప్పన్న తిరువీధి

ప్రజాశక్తి- సింహాచలం: సింహాద్రి అప్పన్న దీక్షలు చేపట్టిన భక్తులు మంగళవారం తొలి పావంచా నుంచి పైడితల్లమ్మ గుడి వరకు స్వామివారిని ప్రత్యేక పల్లకిలో ఉంచి కోలాటాలు సేవాగరిడీలు, తప్పెటగుళ్ళు, ఇంకా వివిధ రకాల వాయిద్యాలతో సందడి నడుమ, మహిళలు కలశాలతో రాగా బారే ఊరేగించారు. అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుస్వామి రాజు స్వామి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో అప్పన్న దీక్షాపరులు, స్థానిక భక్తులు మహిళలు పాల్గొన్నారు.

యాజమాన్యాల నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు

- అనుభవం లేని కాంట్రాక్టర్లకు పర్కులు
- అధికారుల పర్యవేక్షణ కరువు

ప్రజాశక్తి - పరవాడ

ఫార్మా యాజమాన్యాల నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని కార్మికులు చెబుతున్నారు. ఉత్పత్తి, కంపెనీ మెయింటెనెన్స్ నేరుగా యాజమాన్యం చూడాల్సి ఉండగా, కాంట్రాక్టర్లకు అప్పగించడం, అందులోనూ అనుభవం లేనివారికి ఇవ్వడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. వీటిపై పర్యవేక్షించాల్సిన ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వంటి అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పరవాడ ఫార్మాసిటీలోనే లారస్ ల్యాబ్ ఫ్యాక్టరీలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో నలుగురు సజీవ దహనం కాగా, ఒకరు తీవ్రంగా గాయపడి మృత్యువుతో పోరాడుతున్నారు. ఈ ప్రమాద విషయాన్ని కంపెనీ యాజమాన్యం, పోలీసులు గోప్యంగా ఉంచారు. నలుగురు సజీవంగా దహనమైన విషయంపై కంపెనీ యాజమాన్యం పోలీసులు మీడియాకు తప్పుడు సమాచారం ఇచ్చి తప్పు తోవపట్టించడానికి ప్రయత్నించినట్లు కార్మికులు మండిపడుతున్నారు.

సోమవారం లారస్‌లో జరిగిన ప్రమాదంలో సజీవదహనమైన కార్మికుడు

ప్రమాదాలకు కారణాలు

ప్రమాదాలు జరగడానికి యాజమాన్య లాభాపేక్ష, నిర్లక్ష్యమే కారణంగా తెలుస్తోంది. రియాక్టర్ టెంపరేచర్ మొదటి బ్యాచ్ 120 డిగ్రీల నుండి 270 డిగ్రీల మధ్య, రెండవ బ్యాచ్ 270 డిగ్రీలు నుండి 400 డిగ్రీలు మధ్య ఉండాలి. ఆ నిర్ణీత టెంపరేచర్ దాటితే ఫైర్ అవుతుంది. ఇక్కడ కెమిస్ట్రీలు సరిగా టెంపరేచర్ గమనించ లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ఫార్మా కంపెనీలు అనుభవం లేని కాంట్రాక్టర్లను నియమించి వారితో ఒప్పందాలు చేసుకుంటున్నాయి. వారు లాభాలపైనే ప్రధానంగా దృష్టి పెట్టి సరైన అనుభవం లేని, శిక్షణ లేని కెమిస్ట్రీలను, హెల్పర్లను నియమిస్తున్నారు. వారికి పర్కు సరిగా తెలియక రియాక్టర్ల టెంపరేచర్ గమనించలేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అలాగే కెమిస్ట్రీలు లేకుండా హెల్పర్లతో రియాక్టర్ వద్ద పని చేయించడం వల్ల కూడా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వీటికి తోటు కెమిస్ట్రీలు, హెల్పర్లకు తక్కువ జీతాలు ఇవ్వడంతో వారు ఒత్తిడి గురవుతున్నారు. యాజమాన్యాలు, కాంట్రాక్టర్లు లాభాలే పరమావధిగా భావించి అనుభవం లేని వారితో పని చేయించడం వల్ల రియాక్టర్లు ప్రమాదాలకు గురై కార్మికుల దహనమైపోతున్నారు. వీటిపై యాజమాన్యం పట్టించుకోవడం లేదు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వంటి అధికారుల పర్యవేక్షణ కొరవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వీటిపై దృష్టి సారించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని, లారస్ కంపెనీలో ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టాలని కార్మికులు కోరుతున్నారు.

ఆందోళనలో మాట్లాడుతున్న నిర్వాసిత నాయకుడు

58వ రోజుకు నేవీ నిర్వాసితుల ఆందోళన

ప్రజాశక్తి-రాంబిల్లి

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎన్ఎఒబి నిర్వాసితులు వాడనర్సాపురం సమీపంలో నేవీ మెయిన్ గేట్ ఎదుట చేపట్టిన ఆందోళన 58వ రోజుకు చేరింది. మంగళవారం ఎనిమిది గ్రామాలకు చెందిన నేవీ నిర్వాసితులు రోడ్డుపై బైఠాయించి పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం, అధికారులు ఇచ్చిన హామీలను, తమతో చేసుకున్న ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సుమారు రెండు నెలల నుంచి శాంతియుతంగా ఆందోళన చేస్తున్నా పాలకులు, అధికారులు స్పందించకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా పెండింగ్ ప్యాకేజీలు ఇవ్వాలని, జెట్టీ నిర్మాణం చేపట్టాలని, అంత వరకు ఆధార్ ఆధారంగా నేవీ గేట్‌లో నుండి చేపల వేటకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేవీ నిర్వాసిత జెఎసి నాయకులు, 8 గ్రామాల నిర్వాసితులు పాల్గొన్నారు.

లారస్ ప్రమాదంపై

సమగ్ర విచారణ చేపట్టాలని రాస్తారోకో

రాస్తారోకో చేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - పరవాడ

లారస్ యూనిట్-3లో సోమవారం జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ చేయాలని, చనిపోయిన కార్మిక కుటుంబాలకు కోటి రూపాయలు పరిహారం చెల్లించాలని కోరుతూ ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన మంగళవారం లంకెలపాలెం జంక్షన్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వాలు భద్రతా ప్రమాణాలపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలు జరిగినప్పుడు తూతూ మంత్రంగా ప్రకటనలు చేసి తరువాత పట్టించుకోకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకటస్వామి, కనకారావు, రమణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టిఎన్‌టియుసి నిరసన

అచ్యుతాపురం : లారస్ కంపెనీ మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని టిఎన్‌టియుసి జిల్లా కార్యదర్శి కొండబాబు, మత్స్యకార సంఘం నాయకుడు మెరుగు బాపు నాయుడు డిమాండ్ చేశారు. లారస్ కంపెనీ ప్రమాద సంఘటనపై పూడిమడక గ్రామంలో మంగళవారం వారు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు చొప్పున పరిహారంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోవిరి బంగారయ్య, మల్లి పోలయ్య, మైలపల్లి ధనరాజ్, కోవిరి దుర్గారావు, ధోని ఎర్రయ్య, కంబాల రాజు, చోడిపల్లి గంగరాజు, ఎరిపల్లి శివకోదండరావు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇవ్వాలి

అనకాపల్లి : లారస్ మృతుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారంతో పాటు ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి నాయకులు కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఫార్మా పరిశ్రమల్లో తరచు ప్రమాదాలు జరుగుతున్నా పరిశ్రమల శాఖ ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణ కొరవడుతోందన్నారు. పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథ్ జిల్లాలో తరచూ జరుగుతున్న ప్రమాదాలను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు నాయుడు మల్లికార్జునరావు, బోయిన గోవిందు, మత్తుర్తి సూరిబాబు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న టిఎన్‌టియుసి నాయకులు

లారస్ బాధిత కుటుంబాలకు బండారు పరామర్శ

పరవాడ : లారస్ కంపెనీలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మంగళవారం పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎల్‌జి పాలిమర్స్ ప్రమాదంలో చనిపోయిన వారికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కోటి రూపాయలు ప్రకటించారని, ఇప్పుడు తక్కువగా ఇవ్వడం దారుణమన్నారు. మాజీ జెడ్‌పిటిసి పైలా జగన్నాథరావు, టిడిపి నాయకులు అట్ల సన్యాసి అప్పారావు, వియ్యపు చిన్నా, రొంగలి గోపాల్ కృష్ణ, వర్రి వసంత రావు, పైలా ముత్యాల నాయుడు పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి- అనకాపల్లి

అనకాపల్లి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గాంధీనగరం జీవీఎంసీ ఉన్నత పాఠశాల సారధ్యంలో మంగళవారం వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభమయ్యాయి. స్థానిక వేల్పుల వీధి రాందేవ్ జిమ్‌లో మంగళవారం ఈ పోటీలను వైసిపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, యువజన విభాగం అధ్యక్షులు జాజుల రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను, క్రీడాకారులను ఎంతో ప్రోత్సహిస్తోందన్నారు. ఈ సందర్భంగా జాతీయ వెయిట్ లిఫ్టర్, విశ్రాంత రైల్వే అధికారి కరిమత్తుల శ్రీనివాస్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ సంఘం అధ్యక్షులు ఉగ్గిన అప్పారావు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ శేఖర్, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు కెఎం నాయుడు, కార్యదర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

దళితులకు శ్మశానాలు ఏర్పాటుపై హర్షం

ప్రజాశక్తి- దేవరాపల్లి : రాష్ట్రంలోని దళితులకు ఎకరం భూమిని శ్మశాన వాటికకు కేటాయిస్తూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల అనకాపల్లి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాటపల్లి అప్పారావు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను ముఖ్యమంత్రి జగన్ చొరవ చూపి శ్మశాన వాటికలను యుద్ధ ప్రతిపాదించిన ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు.

ఐద్వా పతాకావిష్కరణ

ప్రజాశక్తి-అచ్యుతాపురం

అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జాతీయ మహాసభలు సందర్భంగా మంగళవారం పూడిమడక గ్రామంలో ఆ సంఘం పతాకాన్ని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మాణిక్యం ఎగరవేశారు. జనవరిలో 6, 7, 8, 9 తేదీలలో కేరళలో ఐద్వా ఆలిండియా మహాసభలు జరుగుతున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా ప్రతినిధులు లక్ష్మి, బంగారమ్మ, దేవుడమ్మ, మత్స్యకార సంఘం నాయకుడు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా జెండా ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతున్న మాణిక్యం

ఫార్మా నిర్వాసితుల న్యాయ పోరాటానికి

అనుమతి నిరాకరణ సరికాదు

ప్రజాశక్తి - పరవాడ : ఫార్మాసిటీ భూ నిర్వాసితుల సమస్యలపై శాంతియుతంగా రిలే నిరాహార దీక్ష చేయడానికి అనుమతి కోరితే అందుకు పోలీసులు నిరాకరించడం సరికాదని వైసిపి మండల మాజీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శాంతిభద్రతల పేరుతో నిరసన తెలియజేసే హక్కును హరించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అవుతుందన్నారు. ఫార్మా కంపెనీల్లో నిర్వాసితులకు 75 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని, రాంకీ సంస్థల్లో కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కాంట్రాక్టు సంస్థలపై విచారణ చేయాలని, ఫార్మా కాలుష్యం వల్ల రోగాలపాలైన వారికి నష్టపరిహారం చెల్లించాలని, తాడి, తానాం, ఇ.బోనంగి, లంకెలపాలెం గ్రామ ప్రజలను పొల్యూషన్ నుంచి కాపాడాలని, ఇళ్లు, భూములు కోల్పోయిన వారికి ఇంటికో ఉద్యోగం, లేదా రూ.20 వేలు చొప్పున నెలసరి జీవన భృతి కల్పించాలని, మేజర్ సన్స్‌కు పట్టాలివ్వాలని తదితర డిమాండ్లపై వచ్చే నెల 3న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి పోరాట కార్యాచరణ రూపొందిస్తామని చిన్నారావు తెలిపారు.

నవరత్న ద్వైవార్షిక నగదు రూ.11.85 కోట్లు విడుదల

ప్రజాశక్తి-అనకాపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్న పథకాలు 2022-23 ద్వైవార్షిక కాలానికి జిల్లాకు చెందిన 83,533 మంది లబ్ధిదారులకు రూ.11.85 కోట్ల చెక్కును మంగళవారం కలెక్టర్ రవి పఠాన్ శెట్టి చేతుల మీదుగా విడుదల చేశారు. స్థానిక కలెక్టరేట్‌లో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ఏ ఒక్కరు పథకాలకు దూరం కాకూడదని ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరో అవకాశం ఇచ్చారన్నారు. అర్హులై పథకాలకు అందనివారు నెలలోపు తమ వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెసి కల్పన కుమారి, డిఆర్‌ఓ వెంకటరమణ, డిఎల్‌డిఓ మంజుల వాణి, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న కలెక్టర్ రవి, జెసి కల్పనాకుమారి

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి, జెడ్‌టిపిసి

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి- కె.కోటపాడు : మండలంలోని కె.కోటపాడు, మేడిచర్ల, రొంగలి నాయుడుపాలెం, సింగన్నదొరపాలెం, చౌడువాడ రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం ఎ గ్రేడ్ రకం క్వింటాకు రూ.2,060, సాధారణ రకం క్వింటాకు రూ.2040 మద్దతు ధర ఇస్తున్నట్లు చెప్పారు. ధాన్యం విక్రయించిన రైతులకు 21 రోజుల్లో వారి ఖాతాల్లో నేరుగా సొమ్ము జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఈర్లే అనురాధ, కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ చల్లా సత్యనారాయణమూర్తి, ఏవో సోమశేఖర్, వెలుగు ఏపీఎం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సిసి ఏక్ భారత్ శ్రేష్టకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-అచ్యుతాపురం : నెల్లూరులో జనవరి 6 నుంచి 15 వరకు జరగనున్న ఎన్‌సిసి ఏక్ భారత్ శ్రేష్ఠ కార్యక్రమానికి ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలిటెక్నిక్‌లో డిప్లమో చదువుతున్న జి.లోవర్ధన్, సిహెచ్ చిన్నారి దీనికి ఎంపికైనట్లు పేర్కొన్నారు.

ఆర్టీసీ కాలనీలో రోడ్ల మరమ్మత్తు చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని కొత్తూరు పంచాయతీ ఆర్టీసీ నగర్లో రోడ్ల మరమ్మతు చేయాలని, అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ రాజాన దొరబాబు, కోన లక్ష్మణ, వి.రాజు, విత్తనాల పోతురాజు తదితరులు శిథిలమైన రోడ్డును పరిశీలించారు. 10 సంవత్సరాలుగా కాలనీలో తాగునీటి, రహదారి సమస్యలతోనూ, డ్రైనేజీ, వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మంత్రి అమర్నాథ్, కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వంగవీటి రంగా వర్ధంతి

ప్రజాశక్తి-వడ్డాది : వంగవీటి మోహన రంగా 34 వర్ధంతిని వడ్డాదిలో ఘనంగా నిర్వహించారు. యువకులు రంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి, వాసు, మాణీలు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు ఆలయాల్లో ఉచిత దర్శనానికి అనుమతివ్వాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ఆలయాల్లో వృద్ధులకు ఉచిత దర్శనానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ మంగళవారం అనకాపల్లి జిల్లా వయోవృద్ధుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు కాండ్రేగుల అప్పారావు, భీశెట్టి కృష్ణ అప్పారావు జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి బుద్ధ లక్ష్మీ నగేష్‌కు వినతి పత్రం అందజేశారు. గుర్తింపు కార్డులు ఉన్న వృద్ధులను తిరుమల తిరుపతి దేవస్థానం, షిరిడి, కనకదుర్గ ఆలయాల్లో ఉచిత దర్శనం ఇస్తున్నారని, అనకాపల్లి నూకాంబిక ఆలయంలో కూడా ఉచిత దర్శనానికి అనుమతి ఇవ్వాలని కోరారు.

ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి-రాంబిల్లి : మండలంలోని లాలం కోడూరు శివారు సాటిమట్ట గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కసిరెడ్డి నరసింహారావు, జెడ్పిటిసి దూల నాగరాజు, సీనియర్ నాయకులు శ్రీనుబాబు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న గ్రామస్తులు

మాడుగుల టిడిపిలో 'ఇదేమి కర్మ'రా బాబూ..!

- మరోసారి బయటపడ్డ విబేధాలు
- కలిసి చేసేందుకు రామానాయుడు గ్రూపు నిరాకరణ
- కలిగొట్లలో ఒకే రోజు వేర్వేరుగా కార్యక్రమాలు
- నేతల తీరుపై విస్మయం వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు

కలిగొట్లతో ర్యాలీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, ఆయన గ్రూపు నాయకులు

ప్రజాశక్తి- దేవరాపల్లి

ఒకే పార్టీ.. ఒకే నినాదం.. ఒకే కార్యక్రమం.. అయితే వేర్వేరుగా కార్యక్రమాలు. మాడుగుల టిడిపిలో నేతల మధ్య ఉన్న విబేధాలు మరో సారి బయటపడ్డాయి. దీంతో టిడిపి కేడర్‌లో అయోమయం నెలకొంది. మాడుగుల టిడిపిలో ఇదేం కర్మరా బాబూ అంటూ సొంత పార్టీ శ్రేణులే నాయకుల తీరుపై మండిపడుతున్నారు. అంతా కలిసి పార్టీని బలోపేతం చేయాల్సిన నాయకులే ఎడముఖం, పెడ ముఖంతో వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహించి పార్టీకి తలవంపులు తెస్తున్నారని ఆ పార్టీ కార్యకర్తలు తలలు పట్టుకుంటున్నారు.

'ఇదేమి కర్మ మన రాష్ట్రానికి' అనే నినాదంతో టిడిపి అధినేత చంద్రబాబు రాష్ట్రమంతా తిరుగుతున్నారు. ఆయన పిలుపు మేరకు నియోజకవర్గంలో ఇప్పటికే పలు గ్రామాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. దేవరాపల్లి మండలం కలిగోట్ల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని చేపట్టారు. ఇదే రోజు మండలంలోని బి.కింతాడ గ్రామంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిజి.కుమార్, సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు ఆధ్వర్యంలో నిర్వహించాల్సి ఉండగా, అనివార్య కారణాల వలన అది వాయిదా పడింది. దీంతో కలిగొట్లలో ఈ కార్యక్రమాన్ని కలిసి చేద్దామని పివిజి.కుమార్ సూచించారు. దీనికి మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, ఆయన గ్రూపు నాయకులు నిరాకరించారు. దీంతో కలిగొట్లతో సోమవారం రాత్రి రెండు గ్రూపులు వేర్వేరుగా ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనేక కార్యక్రమాన్ని నిర్వహించాయి.

ఒకపక్క వైసీపీ పాలనకు వ్యతిరేకంగా ప్రజల్లోకి వెళ్లాల్సిన నాయకులు, వారిలో వారే విబేధించుకుంటూ కేడర్ ముందు చులకన అవుతున్నారు. ఇటీవల ఐక్యతా రాగం వినిపించి మాడుగుల కోటపై టిడిపి జెండాను ఎగురవేస్తామని ప్రకటించడంతో కేడర్‌లో ఉత్సాహం నెలకొంది. ఇందులో భాగంగా నియోజకవర్గం ఇన్‌ఛార్జి కుమార్‌తో కలిసి సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు కార్యక్రమాలు చేస్తుండగా, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి, ఆయన గ్రూపు మాత్రం అందుకు సిద్ధంగా లేనట్లు సోమవారం నాటి సంఘటన తేటతెల్లం చేస్తుంది. దీంతో సొంత పార్టీ కార్యకర్తలే ఇంక వీరు మారరు.. అంతే సంగతులు అంటూ అక్కడే గుసగుసలాడుకోవడం కనిపించింది. ముందు ముందు మాడుగుల నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు ఎలా ఉంటాయోనని ఆ పార్టీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

డ్రైనేజీ, రహదారి సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-అచ్యుతాపురం

అచ్యుతాపురం జంక్షన్‌లో డ్రైనేజీ సమస్యను పరిష్కారం చేసే దిశలో పనులు సాగుతున్నాయి. అనకాపల్లి రహదారికి తూర్పు పడమరకు అడ్డంగా జెసిబి సాయంతో లోతుగా కాలువ తవ్వే పనులు చేపట్టారు. అందులో సిమెంట్ గొట్టాలు వేస్తున్నారు. రెండు రోజులుగా పనులు చురుకుగా సాగుతున్నాయి. వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా పోలీసులు దగ్గరుండి ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేస్తున్నారు. ఇలా ఉండగా అచ్యుతాపురం నుంచి అనకాపల్లి వెళ్లే రహదారిపై పడిన గొయ్యిలను పూడ్చి వేస్తున్నారు. ఈ రహదారి మరమ్మతు పనులకు అంకుల్ పరిశ్రమ కోటి రూపాయలు వరకు ఆర్థిక సహాయం చేసినట్లు ఇటీవల ఎమ్మెల్యే కన్నబాబురాజు ప్రకటించారు.

జోరుగా సిసి రోడ్ల నిర్మాణం

ప్రజాశక్తి- దేవరాపల్లి

మండలంలోని పలు గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. మండలంలోని మామిడిపల్లిలో సుమారు రూ.20 లక్షలతో నిర్మాణం అవుతున్న సిమెంట్ రోడ్డు పనులను పంచాయతీరాజ్ శాఖ ఏఈ ఉమామహేశ్వరరావు, జడ్పీటీసీ కర్రి సత్యం, సర్పంచ్ సూరినాయుడు మంగళవారం సాయంత్రం పరిశీలించారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ట్యాబ్‌లు అందజేస్తున్న కార్పొరేటర్ కొణతాల నీలిమ

ప్రజాశక్తి- అనకాపల్లి

స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు జీవీఎంసీ 80వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కరరావు మంగళవారం ప్రభుత్వం సరఫరా చేసిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ విద్యా వ్యవస్థలో కీలక మార్పులు తెస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ కర్రి గంగాధరరావు, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని తేగాడ కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, కొత్తపల్లి హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు ఎమ్‌పిపి కలగా లక్ష్మి, జెడ్‌పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కలగా గున్నయ నాయుడు, శ్యామ్ సన్, కెజిబివి ప్రిన్సిపాల్ చంద్రకళ, వైసిపి నాయకులు మలసాల కిషోర్, నీటిపల్లి లక్ష్మి, గొల్లివిల్లి శ్రీనివాసరావు, అద్దిపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కె.కోటపాడు : మండలంలోని కె.కోటపాడు, పాతవలస పాఠశాలల్లో 8వ తరగతి విద్యార్థులకు ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, జెడ్పిటిసి అనురాధ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కె.కోటపాడు పాఠశాలలో 83 మందికి, పాతవలసలో 36 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మధుమూర్తి, హెచ్‌ఎంలు బోలెం వెంకటరమణమూర్తి, శ్రీనివాస్, ఎంపీటీసీ లక్ష్మి పాల్గొన్నారు.

యలమంచిలి రూరల్ : మండలంలో పెద్దపల్లి, పురుషోత్తపురం, పులపర్తి, ఏటికొప్పాక గ్రామాలలో 8వ తరగతి విద్యార్థులకు బైజుస్ కంటెంట్‌తో కూడిన టెబ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ బొద్దేపు గోవింద్, జెడ్పీటీసీ సంధ్య రాము, వైసిపి నాయకులు బొద్దపు యర్రయ్య దొర, మున్సిపాలిటీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పరవాడ : స్థానిక జెడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు, జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, వైస్ ఎంపీపీలు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, వైసిపి నాయకులు అన్నంరెడ్డి అజయ్ రాజ్, చుక్క రాము నాయుడు, కోన రామరావు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, ఎమ్ఇఓ సనీత తదితరులు పాల్గొన్నారు.

వడ్డాది : వడ్డాది కేజీబీవీలో విద్యార్థులకు జెడ్పిటిసి దొండ రాంబాబు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దొండా లలిత నారాయణమూర్తి, కెజిబివి ప్రత్యేకాధికారి కొసూరి అన్నపూర్ణ, కోవెల జనార్ధన్, తమరాణ వెంకట రమణ, స్కూల్ కమిటీ చైర్మన్ వెలుగుల వరహాలు, హెచ్‌ఎం పివి శేషు బాబు పాల్గొన్నారు.

రోలుగుంట : విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలన్న తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి సమూల మార్పులు తీసుకు వస్తున్నారని చోడవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ కొనియాడారు. రోలుగుంట ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. మండలంలో 350 మంది విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరాలనే గొప్ప సంకల్పంతో సిఎం ఉన్నారని చెప్పారు. బైజూస్ సంస్థతో ఒప్పందం చేసుకొని విద్యార్థులకు అన్ని పాఠ్యాంశాలను డిజిటల్ విధానంలో బోధించుటకు ప్రభుత్వం ఒప్పందం చేసుకుందన్నారు. ఇందుకోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందని చెప్పారు. విద్యార్థులు ట్యాబ్‌లను వినియోగించుకొని బాగా చదువుకొని మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్రంశెట్టి శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్యాబ్ అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మశ్రీ

నర్సీపట్నం రూరల్ : మండలం వేములపూడి హైస్కూల్లో చదువుతున్న ఎనిమిదో తరగతి విద్యార్థులకు మంగళవారం ఎంపీపీ సుర్ల రాజేశ్వరి చేతుల మీదుగా ట్యాబ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ, విద్యార్థులు బాగా చదవి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగరం సర్పంచ్ గొంప కన్నయ్యనాయుడు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

చీడికాడ : విద్యార్థులు సాంకేతికపరంగా అభివృద్ధి చెందాలని ఎంపీపీ, జడ్పిటిసి జయమ్మ, శారద వరలక్ష్మి అన్నారు. దిబ్బపాలెం గ్రామంలో విద్యార్థులకు కోపరేటివ్ అధ్యక్షుడు నందారపు రమణబాబు ఆధ్వర్యంలో ఎంపీపీ, జడ్పిటిసిలు ట్యాబులు పంపిణీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఆర్.దేమున్నాయుడు, ఎంపీటీసీ దారపు పెద్ది నాయుడు, స్కూల్ కమిటీ చైర్మన్ మరిడియా, అప్పారావు, నాగరాజు, మాణిక్యం పాల్గొన్నారు

సిఎం పర్యటనకు భారీ ఏర్పాట్లు

-ఎమ్మెల్యే గణేష్ నిరంతర పర్యవేక్షణ -అధికారులతో ఆర్‌డిఒ సమీక్ష- 30వ తేదీకి వాయిదా

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్ :ఈనెల 30న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నర్సీపట్నంలో భారీ ప్రాజెక్టులు శంకుస్థాపనతో పాటు భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు స్థానిక ఎమ్మెల్యే గణేష్ ఏర్పాట్లను చేస్తున్నారు. సభా ప్రాంగణం భారీ ఎత్తున అలంకరించారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి హెలీప్యాడ్ నుండి సభాస్థలి వరకు సుమారు మూడు కిలోమీటర్ల రోడ్ షో నిర్వహించినున్న నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.ఎన్నో ఏళ్లుగా విద్యుత్ సమస్యతో కొట్టుమిట్టాడుతున్న ప్రాంతాల్లో నూతన ఎలక్ట్రికల్ ఫోల్స్ ను ఏర్పాటు చేసి విద్యుత్ లైన్‌లను ఏర్పాటు చేశారు. భారీ జన సమీకరణతో పాటు సభ విజయవంతం అవ్వాలనే ఉద్దేశంతో నాయకులు, కార్యకర్తలు విశేష కృషి చేస్తున్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో పార్టీ పటిష్టతతో పాటు నియోజకవర్గ ప్రజలను ఆకర్షించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. తూర్పుగోదావరి, అనకాపల్లి జిల్లాలకు ప్రయోజనం చేకూరే విధంగా రెండు భారీ ప్రాజెక్టులకు సిఎం శంకుస్థాపన చేయనున్నారు. పట్టణ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ట్రాఫిక్ సమస్యతో కొట్టుమిట్టాడుతున్న కారణంగా ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకువెళ్లినట్లు సమాచారం. మెయిన్ రోడ్డుకు 80 అడుగుల వెడల్పుతో రోడ్లు నిర్మించేందుకు ఆర్అండ్‌బి, మున్సిపల్ అధికారుల నుండి నివేదికలు సేకరించినట్లు తెలుస్తోంది. పట్టణంలో ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు మెయిన్ రోడ్డుతో పాటు ఇటు బైపాస్ రహదారికి మోక్షం కలిగించే విధంగా సీఎం దృష్టికి ఎమ్మెల్యే ఉమాశంకర్ గ తీసుకెళ్లనున్నారని, రానున్న ఎన్నికల్లోపు ఇది కార్యరూపం దాల్చేందుకు ఎంఎల్‌ఏ విశేషంగా కృషి చేస్తున్నట్లు తెలిసింది. సీఎం బహిరంగ సభలో కూడా ఈ విషయాలను బహిరంగంగా తెలియజేస్తారని సమాచారం. ఏమైనాప్పటికీ నర్సీపట్నంలో ముఖ్యంగా వెంటాడుతున్న ట్రాఫిక్ సమస్య నుండి ప్రజలకు ఊరట కలిగించేందుకు నేతలు సన్నాహాలు చేస్తున్నారు.

సిఎం పర్యటన మరో సారి వాయిదా

నర్సీపట్నం టౌన్:ఢిల్లీ పర్యటన కారణంగా ఈనెల 30న సిఎం పర్యటించనున్నారని స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఢిల్లీ పర్యటన కారణంగా కొన్ని మార్పులు చేస్తున్నామన్నారు.

సిఎం పర్యటనపై ఆర్‌డిఒ సమీక్ష

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 30న నర్సీపట్నం రావడంతో ఆర్డిఓ భవాని శంకర్ డివిజన్ స్థాయి అధికారులతో ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. నర్సీపట్నంలో ఉన్న పలు హోటల్స్ ను అధికారులకు కేటాయించాలని ఆయన సూచించారు. ఆర్డిఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు అధికారులు ఆయా సమాచారం కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ హేమంత్ కుమార్, మండల డివిజన్ స్థాయి అధికారులు, మున్సిపాలిటీ కమిషనర్ కనకారావు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

వెలసిన ప్లాస్టిక్ ఫ్లెక్సీలు

:నర్సీపట్నంలో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా వందల కొద్ది ఆర్భాటంగా ప్లాస్టిక్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఇటీవల వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్లాస్టిక్ ఫ్లెక్సీలను బ్యాన్ చేయాలని.. క్లాత్ బ్యానరే ముద్దు అంటూ సీఎం చెప్పిన మాటలను నర్సీపట్నం వైసీపీ నాయకులు, కార్యకర్తలు మరచి పోయారు. అబీద్ సెంటర్ నుండి జోగునాదుని పాలెం సీఎం సభ ప్రాంగణం వరకు రోడ్డుకు ఇరువైపులా పెద్ద పెద్ద ఫ్లెక్సీలు, కటౌట్లు ఏర్పాటు చేయడం నర్సీపట్నం ప్రజలను విస్మయానికి గురి చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు విమర్శలు చేస్తున్నారు. పుట్‌పాత్‌లపై జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులను సైతం వెల్లగొట్టి దుకాణాలు తొలగిస్తున్నారు. ఫ్లెక్సీల ఏర్పాటుతో నిత్యం రద్దీగా ఉండే పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు మరింతగా ఇబ్బందిగా మారింది. మున్సిపాలిటీ, సచివాలయ ఉద్యోగులపై వ్యాపారస్తులు విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో కొందరు నాయకులు కలగజేసుకొని వ్యాపారస్తులను వారించారు.

ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాబూరావు

చిత్తశుద్ధితో పని చేయాలి

ప్రజాశక్తి-నక్కపల్లి:ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ ఫలాలను లబ్ధిదారులకు సకాలంలో అందించడంలో సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు చిత్తశుద్ధితో పని చేయాలని ఎమ్మెల్యే గొల్ల బాబురావు కోరారు. మంగళవారం సాయంత్రం సారిపల్లివానిపాలెంలో వైసిపి నాయకులు శీరం నరసింహమూర్తి కొబ్బరి తోటలో సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్ల సదస్సులో ఆయన మాట్లాడారు. అధికారం చేపట్టిన వెంటనే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజల ముంగిటకు అందించాలన్న లక్ష్యంతో సచివాలయ, వలంటీర్ల వ్యవస్థకు సీఎంగా జగన్ శ్రీకారం చుట్టారని అన్నారు. బాధ్యతగా విధులు నిర్వహిస్తూ జవాబుదారీతనంగా ఉండాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అర్హులకు అందించడంలో వలంటీర్ల పాత్ర ఎంతో కీలకంగా మారిందన్నారు. ఏ ఒక్క అర్హులకు సంక్షేమ పథకం అందకపోయినా ఇబ్బందులు పడతారని, అటువంటి పరిస్థితి రానివ్వకూడదని సూచించారు. వలంటీర్లు తమ పరిధిలో వున్న కుటుంబాల పరిస్థితులు, అందుతున్న సంక్షేమ పథకాలపై ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని తెలిపారు. నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చింతలపూడి వెంకట రామయ్య మాట్లాడుతూ, కన్వీనర్లకు, వాలంటీర్లకు దిశా నిర్దేశం చేశారు .ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శీరం నర్సింహమూర్తి, బొల్లం బాబ్జి , సూరకాసుల గోవింద్, ఎలమంచిలి తాతబాబు, లోడగల చంద్రరావు, గొర్ల నరసింహమూర్తి, జనపరెడ్డి శేషారత్నం, గొర్ల బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

మైక్‌సెట్‌ను అందిస్తున్న ట్రస్ట్ సభ్యులు

మైకు సెట్ వితరణ

ప్రజాశక్తి-మాడుగులంమండల కేంద్రంలోని బేతస్త ఏసుక్రీస్తు ప్రార్ధన మందిరానికి అవసరమైన మైకు సెట్టును అనకాపల్లికి చెందిన ఎంవిఆర్ (ముత్యాల వెంకటేశ్వరరావు) సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ సంస్థ అధ్వర్యంలో జరుగుతున్న పలు సేవా కార్యక్రమాలలో భాగంగా దొరల వీధిలోని సదరు చర్చికి వితరణ అందించారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ ఏసురత్నం, ట్రస్ట్ జిల్లా ప్రతినిధి కరణం శ్రీను, మాడుగుల నియోజకవర్గం ప్రతినిధులు అప్పలనాయుడు, ప్రణతి, గాలి శ్రీనివాస్, శ్రీను, కోటేశ్వరరావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూలో నిబంధనలకు తూట్లు

ప్రజాశక్తి-నర్సీపట్నం రూరల్:ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీని రద్దు చేసి కొత్త కమిటీని నియమించకపోతే కలెక్టర్ కార్యాలయ వద్ద ఆందోళన చేస్తామని రాష్ట్ర రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు హెచ్చరించారు. మంగళవారం చెట్టుపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 1న జరిగిన ఇంటర్వ్యూలో నిబంధనలు తుంగలో తొక్కారన్నారు. 22 మందిని అధికారులు ఇంటర్వ్యూ చేసి ఒకే వర్గానికి చెందిన ఐదుగరిని కమిటీ సభ్యులుగా నియమించడం అనుమానాలకు దారి తీస్తుందన్నారు. కమిటీని రద్దు చేసి నూతన కమిటీలో మాలకు ఒకటి, మాదిగకు ఒకటి, రెల్లికి ఒకటి, గిరిజన ఒకటి, మహిళకు ఒకటి కేటాయించాలని, లేకుంటే వచ్చే సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అధికారుల తీరుపై ఆందోళన చేపడతామన్నారు.

'ఫిష్ ల్యాండింగ్' అనుమతులకు వినతి

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని రాజయ్యపేట సముద్రం తీరంలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటుకు స్థలం కేటాయింపునకు అనుమతులు ఇప్పించాలని కోరుతూ అడ్డురోడ్డులో ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బాబురావుకు మంగళవారం జెడ్‌పిటిసి గోసల కాసులమ్మ, గ్రామ సర్పంచ్ తనయుడు పిక్కి కామేశ్వరరావు, మత్స్యకార నాయకులు వినతి పత్రం అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు కూడా మంజూరు చేసినట్లు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, రాజయ్యపేట సముద్రతీరంలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణానికి తీర ప్రాంతంలో అనుకూలంగా ఉన్న సిఆర్‌జెడ్, అటవీ శాఖకు చెందిన భూములు ఉన్నాయన్నారు. వీటిలో 4 ఎకరాల వరకు స్థలం కేటాయింపునకు అనుమతులు ఇప్పించాలని ఎమ్మెల్యేను కోరారు. ఫిష్ లాండింగ్ సెంటర్ లేకపోవడంతో ఈ ప్రాంతానికి చెందిన మత్స్యకారులు వలసలు పోతున్నారని, రాజయ్యపేట తీరంలో ఏర్పాటు చేస్తే 30 వేల మంది మత్స్యకారులకు జీవనోపాధి కలిగించినట్లు అవుతుందన్నారు.మత్స్యకారుల జీవన విధానాన్ని దృష్టిలో పెట్టుకుని స్థలం కేటాయింపునకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు మైలపల్లి సూరిబాబు, దేవుడు, నాగరాజు, పిక్కి కోదండరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న జెడ్‌పిటిసి, సర్పంచ్

బీమా పంపిణీ చేస్తున్న నేతలు

వైఎస్ఆర్ బీమా నగదు పంపిణీ

ప్రజాశక్తి-మాడుగుల: వైయస్సార్ బీమా పథకం లో భాగంగా మంగళవారం మాడుగులలో ఓ కుటుంబానికి నగదు పంపిణీ చేశారు. మాడుగులలో వెంకటరమణ మరణించగా ఆయన భార్య లక్ష్మికు పది వేలు అందజేశారు. మిగిలిన రూ.90,000 బ్యాంకు ఖాతాలోకి నేరుగా జమ అవుతుందని ఎంపీపీ పెదబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల కళావతి, ఎంపీటీసీ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి సిహెచ్ నాయుడు, వైసిపి నేతలు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, ఎడ్లహేమంత్, కుక్కర శ్రీధర్, సయ్యపరెడ్డి సత్తిబాబు, వేమన గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రూ.కోటి పరిహారం ఇవ్వాలి : బిఎస్‌పి

మాట్లాడుతున్న బిఎస్‌పి నేతలు

ప్రజాశక్తి-నర్సీపట్నం రూరల్:పరవాడ ఫార్మా సిటీ ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని .బిఎస్పీ అనకాపల్లి జిల్లా ఇన్చార్జ్ బొట్టా నాగరాజు కోరారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఫార్మా సిటీలో పని చేస్తున్న ఉద్యోగులకు సరైన భద్రత కల్పించడంలో యాజమాన్యం విఫలమైందని ఆరోపించారు. కార్మికులపై యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నాయన్నారు. ఫార్మాసిటీపై ఒక కమిటీ వేసి సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గంగాధర్, లోకేష్, శ్రీరామ్ పాల్గొన్నారు.

నర్సీపట్నంటౌన్:ఫార్మా మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ కోరారు. స్థానిక మండలం బ్యాంక్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమాసంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ,మరణించిన వ్యక్తుల కుటుంబాలకు తక్షణమే 50 లక్షలు, తీవ్రంగా ప్రమాదానికి గురైన వ్యక్తులకు 25 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రామునాయుడు పాల్గొన్నారు.

పరీక్షలు చేస్తున్న వైద్యులు

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి- కోటవురట్ల:మండల కేంద్రంలో గొల్లపేట పాఠశాలలో మంగళవారం పిహెచ్సి వైద్యులు సందీప్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని ఉపాధ్యాయులు పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న సిఐటియు నాయకులు

లారస్ ప్రమాద మృతుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మా సిటీ లారస్ యూనిట్-3లో జరిగిన ప్రమాదంలో మృతిచెందిన కార్మికుల కుటుంబాలను కెజిహెచ్ మార్చురీ వద్ద సిఐటియు నాయకులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, జి.అప్పలరాజు, గనిశెట్టి సత్యనారాయణ, వివి.శ్రీనివాసరావు తదితరులు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్ మాట్లాడుతూ, ఫార్మాసిటీలో ప్రమాదాలు నిత్యకృత్యం అయ్యాయన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత యాజమాన్యం, ప్రభుత్వం హడావుడి చేసి ఎంతో కొంత నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకుంటున్నాయి తప్ప, ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. సేఫ్టీ ఆడిట్ జరపటం లేదన్నారు. వెంటనే ప్రమాదానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని, ప్రమాదకర కంపెనీలను నిషేధించాలని, మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.

ఎయు నియంతృత్వ సర్క్యులర్ ఉపసంహరించాలి: సిపిఎం

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ : ఆంధ్రా యూనివర్సిటీలో పనిచేస్తున్న అధ్యాపకులు, నాన్ టీచింగ్ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తే తీవ్ర చర్యలు తీసుకుంటామని వైస్ ఛాన్సలర్ విడుదల చేసిన నిరంకుశ సర్క్యులర్‌ను సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు తీవ్రంగా ఖండించారు. ఈ అప్రజాస్వామిక సర్క్యులర్‌ను తక్షణం ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. వైస్ ఛాన్సలర్ నియంతృత్వ చర్యలను అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, మేధావులు, విద్యార్థులు వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు. ఎపి ఎంప్లాయీస్ సర్వీస్ రూల్స్ 1964లోని క్లాస్ 17 ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారని తెలిపారు. ఈ సర్వీస్ రూల్స్ యూనివర్సిటీలో పనిచేసే వారికి వర్తించకపోయినా వీసీ ఈ బెదిరింపులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. వీసీ రాష్ట్ర ప్రభుత్వ ఏజెంటుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. యూనివర్సిటీని వైసిపి కేంద్రంగా మార్చేశారని, అకాడమిక్ వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారని తెలిపారు. కోర్సులు రద్దుచేయడం, విద్యార్థులను భయపెట్టడం, గెస్ట్, కాంట్రాక్ట్ టీచింగ్ అసిస్టెంట్స్ తొలగింపు, నిబంధనలకు వ్యతిరేకంగా నియామకాలు జరపడం, ఫీజులు పెంచడం, భౌతికంగా క్లాసులు జరపకుండా ఆన్‌లైన్ క్లాసులతో విద్యార్థులకు నష్టం చేస్తున్నారని పేర్కొన్నారు. వీటిని ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ చర్యలకు పాల్పడుతున్నారని, ఉద్యోగాల నుండి తొలగిస్తున్నారని తెలిపారు. ఈ చర్యలు ఆపకపోతే తీవ్ర ప్రతి ఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

29న వాహనాల వేలం

ప్రజాశక్తి-గొలుగొండ: గొలుగొండ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ నేరాలపై పట్టుబడిన మూడు వాహనాలకు ఈ నెల 29న నర్సీపట్నం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్‌లో వేలం నిర్వహిస్తామని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ కె.రాజారావు తెలిపారు. అనకాపల్లి అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ రవికుమార్ పర్యవేక్షణలో ఈ వాహనాల ఎంవిఐ నిర్ధారించిన ధర నుండి వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు రూ.5వేల అడ్వాన్స్ చెల్లించి టోకెన్ పొందాలన్నారు. వేలంపాటలో వాహనాలు పొందలేని వారికి అడ్వాన్స్ నగదు వెంటనే ఇవ్వడం జరుగుతుందన్నారు.

వైసిపి పాలనకు రోజులు దగ్గర పడ్డాయి

-మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు- పలు చోట్ల ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

ప్రజాశక్తి-గొలుగొండ: వైసిపి పాలనకు రోజులు దగ్గర పడ్డాయని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు జోస్యం చెప్పారు. మండలంలో ఏటిగైరంపేటలో సోమవారం సాయంత్రం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యన్నకు మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,45 ఏళ్లు నిండిన మహిళలకు పింఛన్లు, ఉపాధ్యాయులకు సిపిఎస్ రద్దుతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఎన్నికల ప్రచారంలో జగన్ హామీలు ఇచ్చి ఇప్పుడు మోసం చేశారని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తుపాన్‌కు నష్టపోయిన అరటి రైతులకు హెక్టారుకు రూ.15వేలు ఇచ్చామని, వైసిపి ప్రభుత్వ హయాంలో గత ఏడాది తుపాన్‌కు నష్టపోయిన అరటి రైతులకు పరిహారం ఇవ్వలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెప్పాలని అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, ఉపాధ్యక్షులు నల్లబెల్లి నూకరాజు, తెలుగు యువత మండల అధ్యక్షులు కర్రి నాయుడు, ఏటిగైరంపేట ఎంపిటిసి చింత కాంతం, సర్పంచ్ రామకృష్ణ, సీనియర్ నాయకులు కొల్లి సత్యనారాయణ, భీమిరెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చింతకాయల అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నంరూరల్: వైసిపి పాలనకు చరమగీతం పాడాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు పిలుపునిచ్చారు. నర్సీపట్నం మండలం నీలంపేటలో మంగళవారం సాయంత్రం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసిపి పాలనలో అభివృద్ధిలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందన్నారు. టిడిపి హయాంలోని పలు పథకాలను రద్దు చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సుకల రమణమ్మ, మండల పార్టీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సిఎంకు వినతిపత్రాలు ఇచ్చే హక్కు లేదా

ప్రజాశక్తి నర్సీపట్నం రూరల్: ఈ నెల 30న నర్సీపట్నం వస్తున్న సీఎంకు పలు సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చే హక్కు లేదా అని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో వ భ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రశ్నించారు. మంగళవారం మీడియాకు ఒక వీడియోను విడుదల చేశారు. గతంలో నర్సీపట్నం నిర్వహించిన బహిరంగ సభలో ఎంతో ఆర్భాటంగా ప్రసంగాలు చేసిన సిఎం ఇప్పుడు ముఖ్యమంత్రి హోదాలో నర్సీపట్నం వస్తున్నారన్నారు. సిఎం ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చలేదన్నారు. సీఎంను కలిసి వినతిపత్రం ఇవ్వడానికి కూడా వీల్లేని పోలీసులు ఆంక్షలు పెడుతున్నారన్నారు. రోజుకు నాలుగైదు గంటలు కరెంట్ ఎందుకు తీసేస్తున్నారో అర్థం కాని పరిస్థితి ఉందన్నారు. వ్యవసాయానికి గిట్టుబాటు ధరలేదన్నారు. గతంలో నర్సీపట్నంలో కరెంట్ మీటర్ రీడర్స్కు ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. సిపిఎస్ రద్దు అని చెప్పి ఉపాధ్యాయులను మోసం చేశారన్నారు.

ప్రత్యేక రైళ్ల సేవలు పొడిగింపు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : రానున్న పండుగ సీజన్‌లో ప్రజల డిమాండ్‌ను దృష్ట్యా అదనపు రద్దీని క్లియర్ చేయడానికి ఈస్ట్ కోస్ట్ రైల్వే వివిధ గమ్యస్థానాలకు వీక్లీ స్పెషల్ రైళ్ల సేవలను పొడిగించాలని నిర్ణయించింది. అన్ని రైళ్లు ఇప్పటికే ఉన్న మార్గం, సమయాలు, స్టాపేజ్‌లతో నడుస్తాయి.

08579 విశాఖపట్నం-సికింద్రాబాద్ వీక్లీ స్పెషల్ రైలు జనవరి 4 నుంచి 23వ తేదీ వరకు ప్రతి బుధవారమూ విశాఖపట్నం నుంచి సాయంత్రం 19.00 గంటలకు బయలుదేరి, మరుసటి రోజు 7.00 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. 08580 సికింద్రాబాద్-విశాఖపట్నం వీక్లీ స్పెషల్ రైలు జనవరి 5 నుంచి 23 వరకు ప్రతి గురువారమూ సాయంత్రం 19.40 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి మరుసటి రోజు 6.40 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది.

08585 విశాఖపట్నం-మహబూబ్‌నగర్ వీక్లీ స్పెషల్ రైలు జనవరి 3 నుంచి ఫిబ్రవరి 28 వరకు ప్రతి మంగళవారమూ సాయంత్రం 17.35 గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి మరుసటి రోజు 10.30 గంటలకు మహబూబ్‌నగర్ చేరుకుంటుంది. 08586 మహబూబ్‌నగర్-విశాఖపట్నం వీక్లీ స్పెషల్ రైలు జనవరి 4 నుంచి మార్చ్ 1వ తేదీ వరకు ప్రతి బుధవారం సాయంత్రమూ 18.20 గంటలకు మహబూబ్‌నగర్‌లో బయలుదేరి మరుసటి రోజు 9.50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది.

08583 విశాఖపట్నం-తిరుపతి వీక్లీ స్పెషల్ రైలు జనవరి 2 నుంచి ఫిబ్రవరి 22 వరకు ప్రతి సోమవారమూ సాయంత్రం 19.10 గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.15 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. 08584 తిరుపతి-విశాఖపట్నం వీక్లీ స్పెషల్ రైలు జనవరి 3 నుంచి ఫిబ్రవరి 28 వరకు ప్రతి మంగళవారమూ రాత్రి 21.55 గంటలకు తిరుపతిలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10.15 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది.

08543 విశాఖపట్నం-బెంగళూరు కాంట్ సూపర్‌ఫాస్ట్ వీక్లీ స్పెషల్ రైలు జనవరి 1 నుంచి ఫిబ్రవరి 26 వరకు ప్రతి ఆదివారమూ మధ్యాహ్నం 15.55 గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.15 గంటలకు బెంగళూరు కాంట్ చేరుకుంటుంది. 08544 బెంగళూరు కాంట్-విశాఖపట్నం సూపర్‌ఫాస్ట్ వీక్లీ స్పెషల్ రైలు జనవరి 2 నుంచి ఫిబ్రవరి 27 వరకు ప్రతి సోమవారమూ మధ్యాహ్నం 15.50 గంటలకు బెంగళూరు కాంట్ నుండి బయలుదేరి మరుసటి రోజు 11.00 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది.

02809 భువనేశ్వర్-తిరుపతి వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ జనవరి 7 నుండి ఫిబ్రవరి 25 వరకు ప్రతి శనివారమూ మధ్యాహ్నం 13.55 గంటలకు భువనేశ్వర్‌లో బయలుదేరి, అదే రోజు సాయంత్రం 19.35 గంటలకు దువ్వాడ, ఆదివారం ఉదయం 7.50 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. 02810 తిరుపతి-భువనేశ్వర్ వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ జనవరి 8 నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు ప్రతి ఆదివారమూ రాత్రి 20.00 గంటలకు తిరుపతిలో బయలుదేరి, సోమవారం ఉదయం 8.18 గంటలకు దువ్వాడ, బయలుదేరి 16.30 గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుంది.

'గడపగడపకు మన ప్రభుత్వం'తో సమస్యలు పరిష్కారం

పథకాల బుక్ లెట్‌ను ఇస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మునగపాక రూరల్

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు యలమంచిలి ఎమ్మెల్యే యువి.రమణమూర్తిరాజు, ఎంపీ డాక్టర్ బివి.సత్యవతి తెలిపారు. మండలంలోని పాటిపల్లి సచివాలయం పరిధి నారాయుడుపాలెం, పాటిపల్లి బీసీ కాలనీలో మంగళవారం వారు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంపీ ల్యాండ్ నుంచి రూ.5లక్షలతో పాటిపల్లి బీసీ కాలనీకి నిర్మించిన రెండు సిమెంట్ రోడ్లను వారు ప్రారంభించారు. పాటిపల్లి కెజిబివి, మోడల్ స్కూల్, తోటాడ, నాగలపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్ల జయలక్ష్మి జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, పాటిపల్లి సర్పంచ్ ఆడారి కృష్ణవేణి, నారాయుడుపాలెం సర్పంచ్ కారుకొండ వెంకటలక్ష్మి, ఎంపీడీవో రవికుమార్, తహశీల్దారు బాబ్జి, వైసీపీ నాయకులు ఆడారి గణపతి అచ్చం నాయుడు పాల్గొన్నారు.

సమస్యలపై వినతి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమణమూర్తిరాజుకు స్థానిక టిడిపి నాయకులు పలు సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో టిడిపి నాయకులు సబ్బి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు ఎర్ర రాము, నెల్లి పోతురాజు, కొయ్య అచ్చయ్య నాయుడు తదితరులున్నారు.

సబ్బవరం :

మండలంలోని సబ్బవరం పంచాయతీ శివారు గొర్లివానిపాలెం ఎస్‌సి, బిసి కాలనీలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజు చేపట్టారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎస్‌సి కాలనీ, బిసి కాలనీల్లో సామాజిక భవనాలు, తాగునీటి కుళాయిలు కావాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోకం సూర్యకుమారి బోకం రామునాయుడు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు, వైసిపి నాయకులు అజయ్ రాజ్, మాజీ ఎంపీపీ గొర్లి ఉమా మహేశ్వరరావు, గొర్లి అచ్చం నాయుడు,సబ్బవరపు నారాయణ మూర్తి, బోను నాయుడు, కోటాన వెంకట రమణ, బంతికోళ్ల పద్మ, తహసీల్దార్ బి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.